

కొత్త దశాబ్దంలో స్వయం సమృద్ధ భారతానికి
ఈ బడ్జెట్ పునాది వేస్తుంది: ఆర్థిక మంత్రి

నిర్మలా సీతారామన్ ఇంటర్వ్యూ -
22-25 పేజీలలో

ఫిబ్రవరి 16-28, 2021
సంపుటి 1, సంచిక 16
ఉచిత పంపిణీ కోసం

# న్యూ ఇండియా సమాచార్




# ఈ బడ్జెట్ స్వయం సమృద్ధ భారతం కోసం

కేంద్ర బడ్జెట్‌లో పొందుపరచిన ఆరు కీలక స్తంభాలు
మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారిస్తూ
స్వయం సమృద్ధ భారతం కల నిజమయ్యేందుకు తోడ్పడతాయి

# బాలాకోట్‌పై వైమానిక దాడులకు రెండు సంవత్సరాలు

> “క్షమాశీలుడవై శత్రు సమక్షంలో
> నీవు వినమ్రత చూపినా
> దుష్ట కౌరవులు నిన్ను
> పిరికివాడుగా భావించారు.
> వాస్తవానికి ఆయుధంతోనే
> వినమ్రత ప్రకాశిస్తుంది.
> విజయ సాధకులైన శక్తిమంతుల
> సంధి వచనాలే పూజనీయం
> అవుతాయి”

**రామ్‌ధారి సింగ్ దిన్‌కర్**

బాలాకోట్‌పై వైమానిక దాడుల
తర్వాత 26 ఫిబ్రవరి 2019న
భారత సైన్యం ట్వీట్



న్యూ ఇండియా
# సమాచార్

సంపుటి 1, సంచిక 16 ఫిబ్రవరి 16–28, 2021

**సంపాదకుడు**
కె.ఎస్. ధత్వాలియా, పిడిజి, పిఐబి, న్యూఢిల్లీ

**కన్సల్టింగ్ ఎడిటర్**
వినోద్ కుమార్
సంతోష్ కుమార్

**డిజైనర్**
రవీంద్ర కుమార్ శర్మ

## లోపలి పేజీల్లో

| | | |
|---|---|---|
| 1 | సంపాదకీయం | పేజీ 02 |
| 2 | మెయిల్ బాక్స్ | పేజీ 03 |
| 3 | సంక్షిప్త వార్తలు | పేజీ 04-05 |
| 4 | వ్యక్తిత్వం | పేజీ 06-07 |
| 5 | ముఖపత్ర కథనం<br>కేంద్ర బడ్జెట్ 2021-22 | పేజీ 08-21 |
| 6 | ఇంటర్వ్యూ | పేజీ 22 -25 |
| 7 | దావోస్ చర్చలు | పేజీ 26-27 |
| 8 | కరోనాపై పోరాటం | పేజీ 28-29 |
| 9 | కేవడియాకు రైళ్లు | పేజీ 30-31 |
| 10 | పరాక్రమ్ దివస్ | పేజీ 32 |
| 11 | పిఎంకెవివై 3.0 | పేజీ 33 |
| 12 | ప్రధాన పథకం : ఎస్‌పిఎంఆర్ఎం | పేజీ 34-35 |
| 13 | పద్మ అవార్డులు | పేజీ 36-39 |
| 14 | వ్యవసాయం | పేజీ 40-41 |
| 15 | మంత్రిమండలి నిర్ణయాలు | పేజీ 42 |
| 16 | సానుకూల దృక్పథం | పేజీ 43 |
| 17 | మన్ కీ బాత్ | పేజీ 44 |

**ముద్రణ, ప్రచురణ**

సత్యేంద్ర ప్రకాష్, డిజి, బిఒసి

తరఫున బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్స్

**Printed at**
Infinity Advertising services Pvt.Ltd.
FBD-One Corporate Park, 10th floor,
New Delhi-Faridabad border, NH-1,
Faridabad-121003

**ప్రచురించిన వారు** బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్, రెండో అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003

NEW INDIA SAMACHAR

ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ : DELTEL/2020/78829

response-nis@pib.gov.in

# సంపాదకీయం

సాదర నమస్కారం,

ఈ నవ్య దశాబ్దంలో వెలువడిన కొత్త కేంద్ర బడ్జెట్ చరిత్రాత్మకం. మహమ్మారి ప్రభావిత ఆర్థిక వ్యవస్థకు పునరుత్తేజం ఇవ్వగల అనేక విస్తృత సంస్కరణలను ఈ బడ్జెట్ ఆవిష్కరించింది. 'వి' (V) ఆకారపు పునర్ వికాసం సాధ్యం కాగలదని తాజా ఆర్థిక సర్వే అంచనా వేసిన నేపథ్యంలో ఆర్థిక వృద్ధిని మరింత ముమ్మరం చేయడంపై బడ్జెట్ దృష్టి సారించింది.

"అందరితో కలిసి అందరి అభివృద్ధి" తారకమంత్రమే పునాదిగా... 'ఆరోగ్యం-ప్రజా శ్రేయస్సు, భౌతిక/ఆర్థిక మూలధనంతోపాటు మౌలిక వసతులు, ఆకాంక్షభరిత భారతం కోసం సమ్మిళిత అభివృద్ధి, మానవ మూలధనానికి పునరుత్తేజం, ఆవిష్కరణ-పరిశోధన/అభివృద్ధి, 'తక్కువ ప్రభుత్వ ప్రమేయం సమర్థవంతమైన పాలన (మినిమమ్ గవర్నమెంట్ - మేక్సిమమ్ గవర్నెన్స్)' అనే 6 మూల స్తంభాలపై ఈ బడ్జెట్ నిర్మితమైంది.

కొవిడ్-19 మహమ్మారి అనుభవాల నేపథ్యంలో ఆరోగ్యం-ప్రజా శ్రేయస్సుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిచ్చింది. ఇప్పటివరకూ రూపొందిన బడ్జెట్లలో దేనితో పోల్చినా ఆరోగ్య సంరక్షణ రంగానికి అమిత ప్రాముఖ్యమివ్వడం బహుశా ఇదే తొలిసారి కావచ్చు. దేశం స్వయం సమృద్ధి సాధించే దిశగా ఆత్మవిశ్వాసాన్ని నింపే టీకా తరహాలో ఈ బడ్జెట్ రూపొందింది.

మీ అమూల్యమైన సూచనలను ఇదే ఆదరాభిమానాలతో సదా తెలియజేయండి:

చిరునామా : బ్యూరో ఆఫ్ అవుట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్,

రెండవ అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003

e-mail : response-nis@pib.gov.in

మీ అందరి ఆశీస్సులతో

(కె.ఎస్. ధత్వాలియా)

# మెయిల్ బాక్స్




డియర్ ఫ్రెండ్,

ఇంత అద్భుతమైన పత్రిక తెస్తున్నందుకు ముందుగా నా అభినందనలు అందుకోండి. మన దేశాన్ని మెరుగైన దిశగా నడిపే ప్రతి సానుకూల కార్యాచరణనూ ఈ దేశ పౌరుడిగా నేను సదా సమర్థిస్తాను.

ఈ సందర్భంగా నా సూచనలు:

(1) దేశానికి, పౌరులకు ముఖ్యమైన ప్రభుత్వ పథకాలపై సంక్షిప్త సమాచారం ఇవ్వండి.

(2) దేశానికి నిర్దిష్ట ఘనత తెచ్చిన, ఏదైనా సానుకూల ఫలితం సాధించిన వాస్తవ ధీరోదాత్తుల సమాచారం ఇవ్వండి.

(3) ఏ సంస్థకైనా ఆధారభూతం గనుక న్యాయ, విద్యా వ్యవస్థలలో మార్పులపై సమాచారం ఇవ్వండి.

కృతజ్ఞతలు
హితేష్ కున్వారాని
hit7sci1@gmail.com

సర్,

ప్రస్తుత సంచికను పూర్తిగా చదివిన తర్వాత నవ భారత నిర్మాణంలో ప్రభుత్వ చొరవను ఇది ప్రతిబింబిస్తున్నదని నాకు అర్థమైంది. ఈ దిశగా ప్రతి అడుగులోనూ ఫలితం సిద్ధించాలని ఆకాంక్షిస్తున్నాను.

మీ విశ్వసనీయుడు,

మధుసూదన్
academic1978cskhpkv@gmail.com

డియర్ సర్/మేడమ్

న్యూ ఇండియా సమాచార్ ప్రారంభ సంచిక నుంచీ నేను క్రమం తప్పకుండా చదువుతున్నాను. సామాజిక రంగంలో సంక్షేమంపై అనేక మంది సృష్టించే ఆందోళనపూరిత వాతావారణాన్ని ఛేదించి ఆశాభావం, ప్రగతిని ప్రతిబింబించే వార్తలు, ఆలోచనలు, సమాచారంతో ఈ పత్రిక సంపూర్ణ రూపంతో వెలువడుతోంది.

nayananand164@gmail.com

సర్/మేడమ్

ప్రభుత్వ పథకాలపై న్యూ ఇండియా సమాచార్ ఎంతో ప్రయోజనకర సమాచారం ఇస్తోంది. నా పోటీ పరీక్షల కోసం న్యూ ఇండియా సమాచార్‌కు చందాకట్టాలని భావిస్తున్నాను. దయచేసి దీన్ని పుస్తక రూపంలో పొందే ప్రక్రియ తెలపండి.

ధన్యవాదాలు
పి.శాంతి
pshantir@gmail.com

సర్

న్యూ ఇండియా సమాచార్ పత్రిక ప్రచురణపై ముందుగా మీకు అభినందనలు. డిసెంబరు నెల ఆన్‌లైన్ సంచికలో సంపూర్ణ సమాచారాత్మక సారాంశం చదివి ఎంతో ఆశ్చర్యపోయాను. దయచేసి నా మెయిల్‌కు ఆంగ్ల, బంగ్లా భాషా సంచికలను క్రమం తప్పకుండా పంపండి. ఈ పత్రిక ముద్రిత సంచికల లభ్యతపై సమాచార ఇవ్వండి.

ధన్యవాదాలు,
సుమిత్ మహతా
Sumitmahata14@gmail.com

సర్,

ముఖపత్రం లోపలి పేజీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పద్యం ఎంతగానో ఆకట్టుకుంది. విలియం వర్డ్స్ వర్త్ కవిత్వాన్ని ప్రతిబింబిస్తూ అందులోని సహజ సౌందర్యాన్ని గుర్తు చేసింది. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ కూడా అనేక పద్యాలు రచించిన అటల్ బిహారీ వాజ్‌పేయి బాటలో నడుస్తున్నారు. దయచేసి ఇటువంటి కవితలు మరిన్ని ప్రచురించండి.

ధన్యవాదాలు
డాక్టర్ సతీష్ కె.ఇటగి
డిపార్ట్ మెంట్ ఆఫ్ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్
రాణి చెన్నమ్మ యూనివర్సిటీ, బెంగళూరు (కర్ణాటక)
Satishitagi10@gmail.com

## క్షేత్రస్థాయిలో సైనికుల రక్షణకు ఆర్ఒవి, మందుపాతరలు పసిగట్టే పరికరం




మందుపాతరలతో భద్రత దళాలకు, పౌరుల ప్రాణాలకూ పెనుముప్పు ఉంటుంది. దీన్ని తప్పించేందుకు పుణెలోని మిలిటరీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కెప్టెన్ రాజ్ ప్రసాద్ కృషి చేశారు. ఈ మేరకు నేలపై సంచరిస్తూ మందుపాతరల జాడ కనుక్కొనే మానవరహిత వాహనాన్ని (సాపెర్ స్కౌట్) అభివృద్ధి చేశారు. ఇది మందుపాతర్ల జాడ కనుక్కొనే, ఆ ప్రదేశాన్ని గుర్తిస్తుంది. తద్వారా ఆ క్షేత్రాల్లో దళాలు సురక్షితంగా దాడి చేయగలుగుతాయి. ఈ వాహనం రిమోట్‌ద్వారానడుస్తుంది.దీంతోపాటు ‘ఎక్స్ ప్లోడర్’ పేరిట రిమోట్‌తో నడిచే వాహనాన్ని కూడా ప్రసాద్ తయారు చేశారు. బ్యాక్‌ప్యాక్ పరిమాణంలో గల ఈ తేలికపాటి పరికరం సురక్షిత దూరం నుంచి రిమోట్ సాయంతో ‘ఐఇడి’లను ధ్వంసం చేయగలదు. ఈ ‘ఆర్ఒవి’ (రిమోట్‌లీ ఆపరేటెడ్ వెహికల్), మందుపాతరల జాడ కనుగొనే పరికరాలు పరీక్ష దశలో ఉండగా, ప్రయోగాలు విజయవంతమయ్యాక వీటిని సైన్యంలో ప్రవేశపెడతారు.

## అంకుర భారతం కోసం రూ. 1,000 కోట్ల మూలనిధి

భారత్‌లో అంకుర సంస్థల వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా ‘స్టార్టప్ ఇండియా మూలనిధి’ని ప్రారంభిస్తున్నట్లు 2021 జనవరి 16న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. “ప్రారంభ్: స్టార్టప్ ఇండియా అంతర్జాతీయ సమ్మేళనం”లో ఆయన ఈ మేరకు వెల్లడించారు. దీనికి కేటాయించిన వెయ్యి కోట్ల వల్ల అంకుర సంస్థలకు ఇక మూలనిధి కొరత ఉండదు. అలాగే హామీల ద్వారా మూలధన సమీకరణలోనూ అంకుర సంస్థలకు ప్రభుత్వం సాయపడుతుంది. “యువత కోసం యువత చేత, యువత యొక్క” ప్రాతిపదికగా అంకుర సంస్థల సృష్టికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ సందర్భంగా “మనం వచ్చే ఐదేళ్లకు తగిన లక్ష్యాలు నిర్దేశించుకోవాలి. తదనుగుణంగా మన అంకుర, ఆరంభ సంస్థలు ప్రపంచ దిగ్గజాలుగా, భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాలకు మార్గనిర్దేశం చేసేవిగా ఎదగడమే ధ్యేయం కావాలి”. అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

## డిజిటల్ లావాదేవీల దిశగా వీధి వర్తకులకు శిక్షణ




వీధి వ్యాపారులకు డిజిటల్ లావాదేవీల నిర్వహణలో శిక్షణ ఇవ్వడం కోసం ‘పిఎం-స్వనిధి’ పథకం కింద ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. ఈ మేరకు 2021 జనవరి 4-22 తేదీల మధ్య జాతీయస్థాయిలో ఈ కార్యక్రమం కొనసాగింది. డిజిటల్ లావాదేవీలతో కలిగే ప్రయోజనాల గురించి ఇందులో వీధి వ్యాపారులకు వివరించారు. ప్రతి నెల రూ.100 వరకూ నగదు వాపసు ప్రోత్సాహకంతో డిజిటల్ లావాదేవీలను ఈ పథకం ప్రోత్సహిస్తుంది. అలాగే డిజిటల్ లావాదేవీల నిర్వహణ సరిగా ఉంటే వ్యాపారులకు రుణం సులభంగా లభిస్తుందని బ్యాంకులు కూడా స్పష్టం చేశాయి. ఈ పథకం కింద 50 లక్షల మందికి పైగా లబ్ధి పొందనుండగా వ్యాపారులకు రూ. 10,000 వరకూ నిర్వహణ మూలధనం రుణంగా లభిస్తుంది. కేంద్ర ప్రభుత్వ పథకం కింద, వడ్డీ, రాయితీ, డిజిటల్ నగదు వాపసు తదితరాలు ఇండియన్ బ్యాంకులోని వ్యాపారుల ఖాతాల్లో లభ్యమవుతాయి. ఈ పథకానికి సంబంధించిన అదనపు సమాచారం కోసం స్థానిక బ్యాంకు శాఖలను సంప్రదించవచ్చు.

# భారత తొలి పర్యావరణహిత ఆవుపేడ పెయింట్‌కు కెవిఐసి శ్రీకారం

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ (కెవిఐసి) భారతదేశపు తొలి ఆవుపేడ ఆధారిత పర్యావరణ హిత రంగు "ఖాదీ ప్రాకృతిక్ పెయింట్"ను అందుబాటులోకి తెచ్చింది. ఇది వినూత్నమైనదేగాక ఇటువంటి మొట్టమొదటి ఉత్పత్తి కావడం విశేషం. ఇది విషరహితమైనదే కాకుండా శిలీంధ్ర, సూక్ష్మక్రిమి నిరోధక గుణాలు వంటివి ఉంటాయి. ఇందులో సీసం, పాదరసం, క్రోమియం, ఆర్సెనిక్, కాడ్మియం వగైరా భార లోహాలేవీ ఉండవు. ఎలాంటి వాసనలేని ఈ రంగుకు భారత ప్రమాణాల సంస్థ (బిఐఎస్) ధ్రువీకరణ కూడా లభించింది.





'డిస్టెంపర్, ప్లాస్టిక్ ఎమల్షన్' రూపాల్లో ఉత్పత్తయ్యే ఈ ఖాదీ ప్రాకృతిక్ పెయింట్ ఖరీదు డిస్టెంపర్ లీటరుకు రూ. 120 లు, ఎమల్షన్ లీటరుకు రూ. 225 లు ఉంది.

## శ్రీ సోమ్‌నాథ్ ట్రస్ట్ చైర్మన్‌గా ప్రధాన మంత్రి ఎన్నిక



గుజరాత్‌లోని శ్రీ సోమ్‌నాథ్ ట్రస్ట్ తదుపరి చైర్మన్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్నికయ్యారు. ఈ మేరకు భవిష్యత్ మార్గదర్శిగా ధర్మకర్తలు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ కేశూభాయ్ పటేల్ 2020 అక్టోబరులో కీర్తిశేషులైన నాటి నుంచీ ఈ పదవి ఖాళీగానే ఉంది. దేశానికి అతిగొప్ప వారసత్వ ప్రతీకగా నిలిచిన ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయం, వసతులు, ఇతర ఏర్పాట్లు, వినోద సౌకర్యాలు వగైరాలను మరింత మెరుగు పరచడం ద్వారా భక్తులకు దేశ వారసత్వాన్ని తెలియ చేయడంలో ట్రస్టు సభ్యులు సమష్టిగా తోడ్పడగలరని ప్రధాని ఈ సందర్భంగా ఆశాభావం వెలిబుచ్చారు. సోమ్‌నాథ్ ట్రస్టుకు లోగడ ప్రధాని మొరార్జీ దేశాయ్ చైర్మన్‌గా వ్యవహరించిన నేపథ్యంలో నరేంద్ర మోదీ ఆ పదవిని చేపట్టిన రెండో ప్రధాని కావడం గమనార్హం. ఈ ట్రస్టులోని 8 మంది సభ్యులలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మాజీ ఉప-ప్రధాని ఎల్.కె.అద్వానీ, గుజరాత్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి పి.కె.లహేరి తోపాటు, హర్షవర్ధన్ నియోతియా, జె.డి. పర్మార్ కూడా ఉన్నారు.

## రికార్డుస్థాయిలో రోజుకు 76 కిలో మీటర్ల రహదారుల నిర్మాణం



కేంద్ర రోడ్డు రవాణా-జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ 2021 జనవరి 8న ప్రారంభమైన వారంలో 534 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం పూర్తిచేసి సరికొత్త రికార్డు సృష్టించింది. అంటే- రోజుకు 76 కిలో మీటర్ల మేర రోడ్ల నిర్మాణం పూర్తయింది. ప్రస్తుత 2020-21 ఆర్థిక సంవత్సరానికిగాను- 2020 ఏప్రిల్ నుంచి 2021 జనవరి 15 మధ్య 8,169 కిలో మీటర్ల మేర జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయింది. ఇలా మొత్తం మీద చూస్తే, రోజుకు 28.16 కిలో మీటర్ల వేగంతో రహదారుల పనులు పూర్తయ్యాయి. రోడ్ల పనులు శరవేగంతో సాగుతున్నందున 2021 మార్చి 31నాటికి 11,000 కిలో మీటర్ల నిర్మాణ లక్ష్యం చేరుకోగలమని మంత్రిత్వశాఖ ఆశాభావంతో ఉంది. నిరుడు ఇదే వ్యవధిలో రోజుకు సగటున 26.11 కిలో మీటర్ల వేగంతో 7,573 కిలో మీటర్ల రహదారులు నిర్మించారు. ■




### డిజిటల్ కేలెండర్ యాప్

గూగుల్ ప్లే స్టోర్ లింక్ నుండి, ఆండ్రాయిడ్ డివైజెస్ లో అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకునేందుకు లింక్
https://play.google.com/store/apps/ details?id=in.gov.calendar
IOS డివైజెస్ లో, యాప్ ల నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
https://apps.apple.com/in/app/goi-calendar/id1546365594
https://goicalendar.gov.in/

# 'గురుదేవుని'కి భక్తిపూరిత ప్రణామాంజలి



**రవీంద్రనాథ్ టాగూర్ లేదా 'గురుదేవ్' కవి, రచయితగా మాత్రమే కాదు... ఓ సంగీత జ్ఞాని, తత్త్వవేత్త, చిత్రకారుడుగానూ ప్రసిద్ధులు. ఆయన పద్యాలు, భక్తిగీతాలు ఎంత ప్రసిద్ధమైనవంటే- రెండు దేశాలు.. భారత్, బంగ్లాదేశ్ వాటిని తమ జాతీయ గీతాలుగా స్వీకరించాయి. ఆ మేరకు భారత్‌లో 'జన గణ మన', బంగ్లాదేశ్‌లో 'అమార్ సోనార్ బంగ్లా' రెండూ గురుదేవుని కలం నుంచి జాలువారినవే.**

**జననం: 1861 మే 7 మరణం: 1941 ఆగస్టు 7**

కోల్‌కతాలోని జోరాసంకో సౌధంలో ఆధ్యాత్మిక సంస్కర్తలైన దేవేంద్రనాథ్ టాగూర్, శారదాదేవి దంపతులకు 1861 మే 7వ తేదీన రవీంద్రనాథ్ టాగూర్ జన్మించారు. బహుముఖ ప్రతిభగల ఆయన సృష్టించిన అనేక కళారూపాలు నేటికీ ప్రజలను అబ్బురపరుస్తూనే ఉన్నాయి.

## బాల్యం నుంచే సాహిత్యంతో ప్రత్యేక అనుబంధం

టాగూర్ చిన్నతనం నుంచే సాహిత్యం-కళలతో అనుబంధం కలిగి ఉన్నారు. చిన్నతనంలో సాహితీ పత్రికల ప్రచురణ, సంగీత కచేరీల నిర్వహణ, నాటక ప్రదర్శనలు విరివిగా జరుగుతున్న వాతావరణంలో పెరిగారు. ఈ నేపథ్యంలో ఎనిమిది సంవత్సరాలకే పద్యరచన ప్రారంభించారు. అలా 16 సంవత్సరాల వయసులో 'భానుసింహ' పేరిట తన తొలి కవితా సంకలనాన్ని వెలువరించారు. అదే సమయంలో తన అసలు పేరుతోనే నాటకాలు, చిన్న కథలు రాయడం ప్రారంభించారు. ఆ తర్వాత బారిస్టర్ కావడం కోసం 1878లో ఇంగ్లాండ్ వెళ్లారు. కానీ, పట్టా పొందకుండానే 1880లో బెంగాల్‌కు తిరిగి వచ్చి, తన రచనా వ్యాసంగాన్ని కొనసాగించారు. అయితే, బంగ్లా, ఐరోపా సాహిత్యాలలోని అంశాలను పొందుపరుస్తూ తనదైన సాహిత్యం సృష్టించారు. ఈ క్రమంలో 1901 డిసెంబరు 22న 'బ్రహ్మచర్యాశ్రమ్' పేరిట ఆయన ఏర్పాటు చేసిన పాఠశాల అనంతర కాలంలో 'శాంతినికేతన్'గా మారింది. అటుపైన 1921లో ఆయన విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు.



> నేను నిద్రలో ఉన్నప్పుడు జీవితమంటే ఆనందమేనని కలలుగన్నాను. మేల్కొన్నాక జీవితమంటే సేవేనని స్పష్టమైంది. ఆ ప్రకారం చేయగా, సేవే ఆనందమని తెలుసుకున్నాను. - రవీంద్రనాథ్ టాగూర్

## నోబెల్ పురస్కారం అందుకున్న తొలి ఐరోపాయేతరుడు

బంగ్లా సాహిత్య, సంగీతాలకు 'గురుదేవుడు' పునఃరూపమిచ్చారు. భారత సుసంపన్న సంస్కృతిని ఆయన పాశ్చాత్యులకూ పరిచయం చేశారు. తద్వారా 1913లో నోబెల్ సాహిత్య పురస్కారం పొందిన తొలి ఐరోపాయేతర సాహితీవేత్తగా చరిత్ర సృష్టించారు. అందుకే టాగూర్ రచించిన 'గీతాంజలి'పై 20వ శతాబ్దపు గొప్ప కవులలో ఒకరైన డబ్ల్యూ. బి.ఈట్స్ ప్రశంసలు కురిపించారు. గురుదేవుని రచన "భారొతో భాగ్యో బిధాత" అనే భక్తిగీతంలోని 'జన గణ మన' భారత జాతీయ గీతంగా స్వీకరించబడింది. కాగా, 'అమార్ సోనార్ బంగ్లా' పేరిట ఆయన రచించిన పాటనే బంగ్లాదేశ్ తమ జాతీయగీతంగా స్వీకరించింది. శ్రీలంక జాతీయ గీతం 'శ్రీలంక మాత' కూ గురుదేవులు స్ఫూర్తిగా నిలిచారు. ఎలాగంటే- ఆయన శిష్యుడైన ఆనంద సమరకూన్ ఈ గీతాన్ని రచించి, స్వరపరిచారు.



### 'గురుదేవుడు'- 'మహాత్ముడు'

గాంధీజీ ని మొట్టమొదట 'మహాత్మ'గా సంబోధించిన తొలి సమకాలీనుడు టాగూర్. కాగా, గాంధీజీ ఆయనను 'గురుదేవ్'గా సంబోధించారు. ప్రత్యక్షంగా కలుసుకోవడానికి ముందు కూడా వారిద్దరి మధ్య పరస్పర గౌరవాదరాలు మెండుగా ఉండేవి. అయితే, తమ మధ్య సైద్ధాంతిక భిన్నాభిప్రాయాలు ఉన్నాయని గ్రహించిన తర్వాత కూడా ఆ గౌరవాదరాలు కొనసాగాయి. ఆ మేరకు పరస్పర విమర్శలను సానుకూల భావనతో స్వీకరించేవారు.

## భారత బహుముఖ కవిగాయక శిఖామణి

టాగూర్ స్పృశించని సాహితీ, కళా ప్రక్రియంటూ దాదాపు ఏదీ లేదు. పాట, పద్యం, నవల, కథ, నాటకం, శిల్ప/చిత్రకళ తదితర రంగాలన్నిటిలోనూ ప్రపంచ ప్రసిద్ధమైనవి ఎన్నో ఉన్నాయి. 'గోరా, ఘరే-బైరే, షెషెర్ కవితా, యోగాయోగ్' వంటి అనేక నవలలు రాశారు. చాలా పుస్తకాలను ఆంగ్లంలోకి అనువదించారు. ఈ అనువాద ప్రక్రియతో పాశ్చాత్య ప్రపంచంలోనూ ఆయన ప్రసిద్ధుడయ్యారు. ముఖ్యంగా 'భక్తిగీత గుచ్ఛం- గీతాంజలి'- ప్రచురణతో ఆయన కీర్తి ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ఆయన స్వరపరచని సుమారు 2,230 పాటలు 'రవీంద్ర సంగీత్' పేరిట ప్రసిద్ధి పొందాయి.


## రచనలే ఆయుధాలుగా బ్రిటిష్ పాలకులపై పోరు

బెంగాల్‌ను రెండుగా విభజిస్తామని నాటి భారత వైస్రాయ్ లార్డ్ కర్జన్ ప్రకటించినపుడు టాగూర్ తన సాహిత్యాన్ని ఆయుధంగా మలిచారు. బ్రిటిష్ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తన పద్య, గద్య రచనల ద్వారా ఎండగట్టారు. అలాగే జలియన్‌వాలా బాగ్ ఊచకోత వ్యతిరేక 'నిరసన ప్రకటనకు ప్రతీక'గా బ్రిటిష్ ప్రభుత్వం తనకిచ్చిన గౌరవ బిరుదును పరిత్యజించారు.

## విశ్వభారతి శతవార్షికోత్సవాలు నిర్వహించిన భారత్

విశ్వభారతి విశ్వవిద్యాలయ శతవార్షికోత్సవాలను భారత్ నిర్వహించిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ టాగూర్‌ను స్మరిస్తూ- "వేదకాలం నుంచి వివేకానందునిదాకా సాగిన ఆదర్శ భావజాల ప్రవాహం గురుదేవుడు ప్రవచించిన జాతీయవాదంలోనూ ప్రతిఫలిస్తుంది. అయితే, ఈ ప్రవాహం అంతర్ముఖం కాదు; ప్రపంచ దేశాల నుంచి భారత్‌ను వేరుపరచబోదు. ఆయన దార్శనికత ప్రకారం.. భారత్‌లో అత్యుత్తమమైనదాన్ని ప్రపంచం పొందాలి. అలాగే, ప్రపంచంలోని మంచిని భారత్ కూడా స్వీకరించాలి" అని గుర్తుచేశారు. ■

# నవ భారతావని కోసం



"ప్రతి రంగంలో అభివృద్ధిని ప్రస్తావిస్తూ సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించే బడ్జెట్ ఇది. మరీ ముఖ్యంగా మన దక్షిణాది రాష్ట్రాలు, ఈశాన్య భారతం, ఉత్తరాన లేహ్-లద్దాఖ్ మీద ప్రత్యేక దృష్టి సారించటం నాకు సంతోషంగా ఉంది. భారతదేశపు తీర ప్రాంత రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ను వ్యాపార శక్తి కేంద్రాలుగా తీర్చిదిద్దటానికి వేసిన ముందడుగు ఈ బడ్జెట్. పూర్తి శక్తి సామర్థ్యాలను వెలికి తీయని అస్సాం లాంటి ఈశాన్య రాష్ట్రాల వనరుల వినియోగానికి ఈ బడ్జెట్ చాలా బాగా ఉపయోగపడుతుంది."

-ప్రధాని నరేంద్ర మోదీ

# రూపొందించిన బడ్జెట్ ఇది జ

2021-22 సాధారణ బడ్జెట్ సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఎంతో కొంత ఇచ్చేలా సాగింది. ఇది అభివృద్ధి చోదక బడ్జెట్. ప్రభుత్వ దీర్ఘకాల ప్రణాళికకు అద్దం పడుతుంది. దేశాన్ని స్వయం సమృద్ధం చేయటానికి అవసరమైన నమ్మకాన్ని ఇచ్చే టీకా మందులా పని చేస్తుంది.

**ఆరోగ్య, మౌలిక సదుపాయాల రంగాల్లో కనీవినీ ఎరుగని స్థాయిలో పెట్టుబడులు ప్రకటించటం స్వయం సమృద్ధికి బాట**

సమాజంలో అన్ని వర్గాలనూ కలుపుకుపోతూ ఆశ, నమ్మకం కలిగించే బడ్జెట్ ఇది. దేశాన్ని స్వయం సమృద్ధం చేసి స్వావలంబన దిశలో నడిపించే ప్రణాళిక ఈ బడ్జెట్. దేశమే సమున్నతం అనే దీక్షా భావాన్ని బలోపేతం చేస్తూ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయటం, శక్తిమంతమైన మౌలిక సదుపాయాల కల్పన, ఆరోగ్య భారతం, సుపరిపాలన, యువతకు అవకాశాలు, అందరికీ విద్య, మహిళా సాధికారత, సమ్మిళిత అభివృద్ధి లాంటి అనేక లక్ష్యాలతో బడ్జెట్ ప్రతిపాదనలు ప్రకటించారు.

ఈ దశాబ్దపు తొలి బడ్జెట్, దేశంలో మొట్టమొదటి డిజిటల్ బడ్జెట్ కావటం చరిత్రాత్మకం. ప్రభుత్వం తన ఆదాయం పెంచుకోవటానికి సామాన్యుడి మీద భారం మోపలేదు. వ్యూహాత్మకంగా పెట్టుబడుల ఉపసంహరణకు పూనుకుంది. ఇతర ఆదాయ మార్గాలవైపు చూస్తోంది. కరోనా సంక్షోభం దేశ ఆర్థిక వ్యవస్థ మీద భారం మోపిన నేపథ్యంలో ఆదాయం పెంచుకోవటం ఒక సవాలే. అయితే, ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికతో, ప్రజల భాగస్వామ్యంతో ఈ సంక్షోభాన్ని సైతం అవకాశంగా మలుచుకోగలిగింది. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' (అందరితో కలిసి, అందరి వికాసం కోసం) అనే మంత్రంతో బడ్జెట్ ప్రతిపాదనలు ఆరోగ్యం, శ్రేయస్సు; భౌతిక, ఆర్థిక మూలధనం, మౌలికసదుపాయాలు; ఆకాంక్షాపూరిత భారత్ కోసం సమ్మిళిత అభివృద్ధి; మానవ పెట్టుబడికి పునరుత్తేజం; నవకల్పన, పరిశోధన, అభివృద్ధి; కనీస ప్రభుత్వ జోక్యంతో గరిష్ఠ పాలన అనే ఆరు స్తంభాల మీద నిలబడింది.




తొలిసారి డిజిటల్ బడ్జెట్ : ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ దశాబ్దపు తొలి బడ్జెట్ ప్రవేశపెట్టటమే కాకుండా కనీవినీ ఎరుగని కరోనా సంక్షోభం నేపథ్యంలో డిజిటల్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ సారి బడ్జెట్ ప్రతులు ముద్రించలేదు.

## ఆరోగ్యం, శ్రేయస్సు

సామాన్యుడి అవసరాలు తీర్చే ఈ బడ్జెట్ ఆరోగ్యరంగంలో ఒక విప్లవమవుతుందని చెప్పటం అతిశయోక్తి కాదు. 2021-22 బడ్జెట్ లో ఆరోగ్య, శ్రేయో రంగంలో పెట్టుబడి 137% పెరిగింది. ఇది కేవలం చికిత్సకే పరిమితం కాదు, ప్రాథమిక, ద్వితీయ, తృతీయశ్రేణి ఆరోగ్య వ్యవస్థల మెరుగుదలకు, ఇప్పుడున్న జాతీయ సంస్థల బలోపేతానికి, కొత్త సంస్థల ఏర్పాటుకు కొత్తగా పుట్టుకొస్తున్న వ్యాధుల నిర్ధారణ, చికిత్సకు కూడా సాయపడుతుంది. ఆరేళ్లకు రూ. 64,180 కోట్లతో కేంద్ర ప్రాయోజిత "పిఎం ఆత్మ నిర్భర్ స్వస్థ భారత్ యోజన" ప్రారంభమైంది. పౌష్టికాహార తయారీ, పంపిణీ, ప్రభావ అంచనా లక్ష్యంగా ప్రభుత్వం మిషన్ పోషణ్ 2.0 ను ప్రారంభిస్తుంది.

## అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాల నిర్మాణం

ఏ రకమైన అభివృద్ధికైనా మౌలిక సదుపాయాలే పునాది. ఇది గ్రహించటం వల్లనే ప్రభుత్వం 2014 నుంచి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తోంది. 2021-22 బడ్జెట్ కూడా అందుకు భిన్నమేమీ కాదు. రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 1.18 లక్షల కోట్లు కేటాయించింది. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాం తదితర రాష్ట్రాలలో రోడ్ల మౌలిక సదుపాయాలు పెంచటానికి ఆర్థిక కారిడార్లకు పథక రచన చేస్తున్నారు. జాతీయ మౌలిక సదుపాయాల పైప్ లైన్ ను 7400 ప్రాజెక్టులకు విస్తరించారు.




ప్రయాణం సాఫీగా, వేగవంతంగా సాగటానికి భారతీయ రైల్వేలు

> ఆత్మ నిర్భర్ భారత్ సాధనకు మన దేశ వ్యవసాయ రంగం, మన రైతులు, మన గ్రామాలు. అవి శక్తిమంతంగా ఉన్నప్పుడే ఆత్మ నిర్భర్ భారత్ పునాదులు బలంగా ఉంటాయి.
>
> - ప్రధాని నరేంద్ర మోదీ

> **కరోనాపై పోరాటం జరుపుతున్న సమయంలో గానీ, 'ఆత్మ నిర్భర్ భారత్' సాధించాలని సంకల్పించడంలో గానీ, ప్రభుత్వం ఎప్పుడూ క్రియాశీలంగానే వ్యవహరించింది. ఈ క్రియాశీలతను కొనసాగించడానికి ఈ బడ్జెట్ లోనూ అలాంటి హడావిడి కనబడదు.**
>
> **- ప్రధాని నరేంద్ర మోదీ**

భారత జాతీయ రైలు ప్రణాళిక-2030ని సిద్ధం చేసింది. రికార్డు స్థాయిలో రూ. 1,10,055 కోట్ల బడ్జెట్ కేటాయించారు. అందులో రూ. 1,07,100 కోట్లు మూలధన వ్యయమే. చిన్న నగరాలలో కూడా మెట్రో రైళ్ళు ప్రవేశపెడతారు.

కాలుష్య రహిత ఇంధన ఉత్పత్తి మీద ఎక్కువగా దృష్టి సారిస్తారు. వచ్చే మూడేళ్లలో 100కు పైగా నగరాలకు పైపుల ద్వారా గ్యాస్ అందిస్తారు. దీంతోబాటే, 2021-22 లో సమగ్ర హైడ్రోజెన్ ఇంధన్ మిషన్ ను ఆవిష్కరిస్తారు.

భారతదేశం 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మారటానికి తయారీ రంగం స్థిరంగా రెండంకెల ఎదుగుదల రేటు సాధించాలి.

'ఆత్మ నిర్భర్ భారత్' మీద దృష్టి సారిస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎదగగలిగేలా 13 రంగాలకు ఉత్పత్తితో అనుసంధానమైన ప్రోత్సాహకాల పథకాన్ని ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఇందుకోసం ప్రభుత్వం వచ్చే ఐదేళ్ళలో రూ. 1.97 లక్షల కోట్లు ఖర్చు చేయబోతోంది.


## గ్రామాలు, రైతులు, కూలీల సమ్మిళితాభివృద్ధి


రైతులు, కూలీలు, గ్రామీణ భారతం, వ్యవసాయం, అనుబంధ రంగాల గురించి బడ్జెట్ లో ప్రత్యేక ప్రస్తావన ఉంది. వ్యవసాయ రంగంలో సమ్మిళితాభివృద్ధి సాధించేందుకు పశుగణాభివృద్ధి, పాడి, మత్స్య శాఖల మీద దృష్టిపెట్టి వ్యవసాయ రుణాల లక్ష్యాన్ని 2022 ఆర్థిక సంవత్సరంలో రూ. 16.5 లక్షల కోట్లకు పెంచారు. రైతులకు సులభంగా రుణం లభించటానికి, మార్కెట్లను బలోపేతం చేయటానికి ప్రాధాన్యమిచ్చారు. వెయ్యికి పైగా మార్కెట్లను ఈ-నామ్ తో అనుసంధానం చేసి పారదర్శకత, పోటీతత్వం సాధించాలని ప్రతిపాదించారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు 'స్వామిత్వ పథకం' విస్తరిస్తారు. వలస కార్మికుల కోసం ప్రభుత్వం 'ఒకే దేశం-ఒకే రేషన్ కార్డ్' పథకం ప్రారంభించి లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే అవకాశమిచ్చింది. నాలుగు కార్మిక నియమావళుల అమలు కూడా జరిగింది. ఎస్సీలు, ఎస్టీలు, మహిళల కోసం ఉద్దేశించిన 'స్టాండ్-అప్ ఇండియా' పథకం కింద రుణం అందుబాటు మరింత సులభతరం చేస్తూ, మార్జిన్ మనీని 25 నుంచి 15 శాతానికి తగ్గించాలని ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు. పైగా, ఎంఎస్ఎంఇ రంగానికి అండగా ఎన్నో చర్యలు ప్రకటించారు. ఈ రంగానికి 2020-21లో కేటాయింపులకు రెట్టింపుగా రూ.15,700 కోట్లను ప్రభుత్వం ప్రకటించింది.

## విద్య, పరిశోధనలో పురోగతి

సమాజాభివృద్ధిలో నాణ్యమైన విద్య ప్రధాన పాత్ర పోషిస్తుంది. విద్య, పరిశోధన రంగాలకు బడ్జెట్ లో ప్రత్యేక కేటాయింపులు ఉన్నాయి. ఇందులో భాగంగానే 15,000 పాఠశాలల్లో జాతీయ విద్యా విధానపు అంశాలన్నీ చేర్చి బలోపేతం చేయటం,100 సైనిక్ పాఠశాలల ఏర్పాటు, 750 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ళు ఏర్పాటు చేస్తున్నారు. ప్రమాణాల నిర్ణయం, అక్రెడిటేషన్, నియంత్రణ, నిధులు అందజేత అనే నాలుగు విభాగాలను ఒక గొడుగు కిందికి తెచ్చే భారత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. జాతీయ ప్రాధాన్యతా అంశాలలో పరిశోధనను బలోపేతం చేసేలా మొత్తంగా పరిశోధనారంగం బలపడటానికి నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ఏర్పాటు చేయాలని జాతీయ విద్యావిధానం సూచించింది. అందుకే దీనికోసం వచ్చే ఐదేళ్లలో రూ. 50 వేల కోట్లు వెచ్చించాలని నిర్ణయించారు.

ప్రభుత్వ ప్రమేయం తక్కువ, చేయాలన్న నియమాన్ని పాలన ఎక్కువ ఉండేలా ప్రభుత్వం 75 ఏళ్ళు పైబడ్డ సీనియర్ సిటిజెన్ల పన్ను పత్రాల దాఖలు సడలించింది. పెన్షన్, వడ్డీ ఆదాయం మాత్రమే వచ్చే సీనియర్ సిటిజెన్లు ఆదాయపు పన్ను రిటర్న్ లు దాఖలు చేయనక్కర్లేదు. కార్పొరేట్ పన్ను ప్రపంచంలోనే అతి తక్కువ స్థాయిలో ఉండేలా తగ్గించింది. ■




# సంక్షోభం సంభవించినా అదనపు పన్ను భారం లేదు

**వ్యవసాయ మౌలికవసతుల అభివృద్ధి సెస్ వలన పడే భారం నుంచి ఊరట కలిగించటానికి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ తగ్గించింది. దీంతో సామాన్యుడికి భారం బదలీ కాలేదు. పన్ను స్లాబ్ లో ఎలాంటి మార్పూ లేదు.**


కరోనా సంక్షోభం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన 'ఆత్మ నిర్భరత' పిలుపు ఆర్థిక వ్యవస్థ పుంజుకోవటానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే అంశంగా మారింది. అదే ఆత్మ నిర్భరత నవ భారత బడ్జెట్ లోనూ ప్రతిబింబించింది.

యావత్ ప్రపంచం కరోనా సంక్షోభాన్ని ఎదుర్కొంటుండగా, కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాలను బలోపేతం చేయటానికి ప్రాధాన్యం ఇవ్వటంతోబాటే ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేయటానికి అనేక చర్యలు తీసుకుంది. పన్ను స్లాబ్ లో ఎలాంటి మార్పూ లేదు. కానీ, 75 ఏళ్ళు పైబడినవారిని ఆదాయం పన్ను రిటర్న్ ల దాఖలు నుంచి మినహాయింపునిచ్చారు. ఇదే కాకుండా, పన్ను రిటర్న్ ల దాఖలు సులభతరం చేయటం, రీ-అసెస్ మెంట్ కాల పరిమితిని 6 నుంచి 3 ఏళ్ళకు తగ్గించటం కూడా బడ్జెట్ లో ప్రతిపాదించారు.

వ్యూహాత్మక పెట్టుబడుల ఉపసంహరణకు కొత్త విధానాన్ని ఆమోదించారు. 2020-21 ద్రవ్యలోటును 9.5 శాతంగా నిర్ణయించారు. 2021-22 సంవత్సరానికి ద్రవ్యలోటు 6.8 శాతంగా అంచనా వేశారు. కేంద్ర ప్రభుత్వం దీన్ని 2025-26 నాటికి స్థూల జాతీయోత్పత్తిలో 4.5 శాతం దిగువకు తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ■

# ద్రవ్య లోటు

జిడిపి లో శాతం






- గత కొద్ది నెలలుగా రికార్డు స్థాయిలో జి.ఎస్.టి వసూళ్ళు
- ఆదాయం పన్ను అప్పెల్లేట్ ట్రైబ్యునల్ పరోక్ష హాజరుకు అవకాశం

**₹12,00,000 కోట్లు**

వచ్చే ఏడాదికి స్థూల రుణ సేకరణ

**₹34,83,000 కోట్లు**

వచ్చే ఏడాదికి ప్రభుత్వ వ్యయ అంచనా

**₹1,500 కోట్లు** డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహానికి కేటాయింపు

# భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే నాలుగు కొత్త పథకాలు

## జల్ జీవన్ మిషన్ (పట్టణ)




ఈ పథకం కింద మొత్తం 4,378 పట్టణ ప్రాంతాల్లో 2.86 కోట్ల ఇళ్లకు కుళాయిల ద్వారా నీటి సరఫరా చేయటం. 500 అమృత్ నగరాలలో జలవ్యర్థాల నిర్వహణ లక్ష్యంగా ఉంది. రూ. 2,87,000 కోట్ల వ్యయంతో ఐదేళ్లలో ఇది సాధిస్తారు.

## స్వచ్ఛ భారత్, ఆరోగ్య భారత్

ఆరోగ్య మంత్రిత్వశాఖ బడ్జెట్ ను 10 శాతం పైగా పెంచారు. త్రాగునీటిని, పారిశుద్ధ్యాన్ని జతచేసి మెరుగైన ఫలితాలు రాబట్టడం దీని లక్ష్యం. 'పిఎం ఆత్మనిర్భర్ స్వాస్థ్ భారత్' పథకంలో భాగంగా ఆరేళ్లలో ఆరోగ్యరంగ మౌలిక సదుపాయాలకు రూ. 64,180 కోట్లు ఖర్చు చేస్తారు. 'అర్బన్ స్వచ్ఛ భారత్ మిషన్' 2.0 కు ఐదేళ్ళకు గాను రూ. 1.41.688 కోట్లు కేటాయించారు.

## స్వచ్ఛమైన గాలి



పెరుగుతున్న వాయు కాలుష్య సమస్యకు పరిష్కారంగా 10 లక్షల జనాభా దాటిన 42 పట్టణ కేంద్రాల్లో రూ. 2,217 కోట్లు బడ్జెట్ లో కేటాయించారు.

## తుక్కు రద్దు విధానం



పాత, పనికిరాని వాహనాలను క్రమంగా రద్దు చేయడానికి కొత్తగా తుక్కురద్దు విధానం ప్రకటించారు. ఆటోమేటెడ్ ఫిట్ నెస్ కేంద్రాలలో వ్యక్తిగత వాహనాలకు 20 ఏళ్లకు, వాణిజ్య వాహనాలకు 15 ఏళ్ళకు ఫిట్ నెస్ పరీక్షలు చేస్తారు.

## మిషన్ పోషణ్ 2.0

మొత్తం 112 ఆకాంక్షాపూరిత జిల్లాల్లో పోషకాహారం, పంపిణీ, అందుబాటు, ఫలితం బలోపేతమయ్యేలా ప్రభుత్వం అనుబంధ పోషకాహార కార్యక్రమాన్ని, పోషణ్ అభియాన్ ను విలీనం చేస్తుంది.

మౌలిక వసతులు

# నవభారత అభివృద్ధికి సిద్ధంగా

**ఆర్థిక వ్యవస్థకు మరింత వేగం కల్పించేలా మౌలిక వసతుల విస్తరణకు బడ్జెట్ లో ప్రణాళికలున్నాయి. దీనివలన జాతీయ రహదారులు, రైల్వేలు, మెట్రోతోబాటు ప్రజారవాణాకు ప్రోత్సాహం లభిస్తుంది.**

కరోనా సంక్షోభం సమయంలో మందగించిన ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు కోలుకునే బాటలో 'V' ఆకారపు చిత్రపటంలా కనబడుతోంది. దీనికి మరింత ఊతం ఇచ్చేందుకు మౌలిక సదుపాయాల అభివృద్ధి మీద దృష్టి పెడుతున్నారు. ఉపాధి పెంచటానికి మౌలిక వసతులలో ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలు సడలించి కొత్త ఆర్థిక కారిడార్ లు సృష్టిస్తున్నారు. రూ. 20 వేల కోట్లతో అభివృద్ధి ఆర్థిక సంస్థ (డి.ఎఫ్.ఐ) ఏర్పాటు చేస్తారు. ఈ ప్రతిపాదిత డి.ఎఫ్.ఐ కింద మూడేళ్ళలో రూ. 5 లక్షల కోట్ల రుణ మంజూరు లక్ష్యం.

## ఏడాదిలో 8,500 కిలో మీటర్ల కొత్త రోడ్లు

రూ. 5.35 లక్షల కోట్ల భారతమాల పరియోజన పథకం కింద ప్రభుత్వం 2022 మార్చి నాటికి ప్రభుత్వం మరో 8,500 కిలో మీటర్లకు సిద్ధమవుతోంది. అదే విధంగా మరో 11,000 కిలో మీటర్ల జాతీయ రహదారి కారిడార్ కూడా పూర్తి చేస్తుంది. ఇప్పటిదాకా రోడ్డు రవాణాకు అదనంగా రూ. 1,18,101 కోట్లు కేటాయించారు. అస్సాం కు రూ. 34,000 కోట్లు కేటాయించటం ద్వారా 1,300 కిలో మీటర్లకు పైగా జాతీయ రహదారులు నిర్మిస్తారు. తమిళనాడులో రూ. 1.03 లక్షల కోట్లతో 3,500 కిలో మీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం చేపడతారు. కేరళలో 1,100 కిలో మీటర్ల జాతీయ రహదారులు చేపడుతుండగా అందులో 600 కిలో మీటర్లు ముంబయ్-కన్యాకుమారి కారిడార్ ఉంది. దీనికి రూ. 65,000 కోట్లు వెచ్చిస్తారు.

## భవిష్యత్ అవసరాల కోసం రైల్వేలు

'భవిష్యత్ అవసరాల'కు తగినట్టు భారతీయ రైల్వేలను సిద్ధం చేయటం ఈ ప్రణాళిక లక్ష్యం. 'మేక్ ఇన్ ఇండియా' సుసాధ్యం



## గ్రామీణ భారతం

**₹40** వేల కోట్లు
గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం

**86 %**
ప్రజలకు 'ఒకే దేశం-ఒకే రేషన్ కార్డ్' అందుబాటు

## ప్రజా రవాణా

**₹18** వేల కోట్లతో ప్రజారవాణాకు సాయం

## భారతీయ రైల్వేలు

**100 శాతం**
రైల్ లైన్ల విద్యుదీకరణ 2023 నాటికి

రైల్వేలకు రూ. 1,10,055 కోట్లు, అందులో మూలధన వ్యయానికి రూ. 1,07,100 కోట్లు



చేయటానికి రవాణాఖర్చు తగ్గిస్తున్నారు.

పశ్చిమ, తూర్పు ప్రత్యేక రవాణా కారిడార్ (డి.ఎఫ్.సి)లు 2022 జూన్ కల్లా ప్రారంభమవుతాయి.

### 'మెట్రోలైట్', 'మెట్రోనియో' ఆవిష్కారం

ప్రజా బస్సు రవాణా సేవలకు సహాయంగా రూ. 18,000 కోట్లతో ఒక కొత్త పథకం ప్రారంభిస్తారు. చెన్నైలో 118.9 కిలో మీటర్ల మెట్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 63,246 కోట్లు కేటాయించగా, కొచ్చి లో 11.5 కిలో మీటర్ల మెట్రోకు రూ. 1,975.05 కోట్లు కేటాయించారు. టైర్-2, టైర్-3 నగరాలలో మెట్రోలైట్, మెట్రోనియో అనే రెండు కొత్త టెక్నాలజీలు వినియోగిస్తారు.

### విద్యుత్ పంపిణీ సంస్థ ఎంపిక వినియోగదారుకే

విద్యుత్ పంపిణీని మెరుగు పరచటానికి రూ. 3,05,984 కోట్లతో ఒక కొత్త పథకం ప్రారంభించారు. సంస్కరణలు, పనితీరు ఆధారిత, ఫలితంతో అనుసంధానమైన విద్యుత్ పంపిణీ విధానం ప్రవేశపెట్టారు. ఈ పథకం వలన పంపిణీ కంపెనీలకు సహాయం అంది ప్రీ-పెయిడ్ స్మార్ట్ మీటర్లు, వ్యవస్థల స్థాయి పెంపు లాంటి మౌలిక సదుపాయాలు సృష్టించగలుగుతాయి.

### ప్రారంభం కానున్న జల్ జీవన్ మిషన్ (పట్టణ ప్రాంతం)

2.86 కోట్ల ఇళ్ళకు కుళాయిల ద్వారా నీరు అందించే 'జల్ జీవన్ మిషన్ (పట్టణ)' పథకం ప్రారంభమవుతుంది. 500 అమృత్ నగరాలలో జలరూప వ్యర్థాల నిర్వహణ చేపడతారు. 2021 నుంచి 2026 వరకు పట్టణ ప్రాంత స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 అమలు చేస్తారు.

### ఉజ్వల కింద మరో కోటి కొత్త కుటుంబాల జోడింపు

ఉజ్వల పథకాన్ని విస్తరించటం ద్వారా అదనంగా మరో కోటి కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తారు. వచ్చే మూడేళ్ళలో సిటీ గ్యాస్ పంపిణీ నెట్ వర్క్ లో మరో 100 జిల్లాలు కలుస్తాయి. జమ్మూ, కశ్మీర్ లో ఒక గ్యాస్ పైప్ లైన్ ప్రాజెక్ట్ చేపడతారు

### అందుబాటు ధరలో గృహనిర్మాణంపై ప్రకటనలు

అందుబాటు ధరల్లో ఇళ్ళు లభించేలా చౌకధర ఇళ్ళనిర్మాణ ప్రాజెక్టులకు పన్ను విరామాన్ని మరో ఏడాది పొడిగించారు. ఈ చౌకధర ఇళ్ళ కొనుగోలు కోసం తీసుకునే అప్పు మీద రూ.1.5 లక్షల మేరకు వడ్డీ మినహాయింపును ప్రతిపాదించారు. ▪

### జలమే జీవం

**2.86** కోట్ల ఇళ్ళకు కుళాయిలు

**₹2.87** లక్షల కోట్లు జల్ జీవన్ మిషన్ ( పట్టణ) కోసం

### ప్రయాణం సులభతరం

**₹1.18** లక్షల కోట్లు రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వశాఖకు

**8500** కి.మీ రోడ్ ప్రాజెక్ట్ 2022 మార్చికి ప్రారంభం

ప్రధాన రేవుల నిర్వహణకు పిపిపి పద్ధతిలో 7 ప్రాజెక్టులకు రూ. 2000 కోట్లు




# సంస్కరణల టీకామందు

**రూ. 2,23,846 కోట్లతో ఇదే ఇప్పటిదాకా భారతదేశపు అతిపెద్ద ఆరోగ్య బడ్జెట్. నిరుటి కంటే ఇది 137 శాతం అధికం**

భారతదేశపు సాధారణ బడ్జెట్ లో ఆరోగ్య రంగానికి ఇంత భారీ కేటాయింపులు జరగటం ఇదే మొదటిసారి. ప్రధాని నరేంద్ర మోదీ మాటల్లో చెప్పాలంటే స్వావలంబన భారత్ ఆరు స్తంభాలలో అత్యంత ముఖ్యమైనది ఆరోగ్యం, శ్రేయస్సు. నిరుడు రూ. 94,452 కోట్లు ఉన్న బడ్జెట్ కేటాయింపు ఈ ఏడు 137 శాతం పెరగటమే అందుకు రుజువు.

కరోనా సంక్షోభం నుంచి నేర్చుకున్న పాఠాల ఆధారంగా ప్రభుత్వం ఇన్ఫెక్షన్ సంబంధ వ్యాధుల నివారణ, నియంత్రణ కోసం నిర్థారణ పరీక్షలు, చికిత్సకు సంబంధించిన బలమైన వ్యవస్థ రూపకల్పనకు ప్రాధాన్యమిస్తోంది. బ్లాక్, జిల్లా నుంచి జాతీయ స్థాయి దాకా లాబ్ ల నెట్ వర్క్ ఏర్పాటు చేయటం ద్వారా అలాంటి వ్యాధుల పరీక్షలు సులభమవుతాయి. నాలుగు ప్రాంతీయ వైరాలజీ లాబ్ లు ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం దేశం మొత్తంలో ఒక్క పూణెలో మాత్రమే అలాంటి లాబ్ ఉంది. 17 కొత్త ప్రజారోగ్య విభాగాలను వాడకంలో పెట్టడం, ఇప్పుడున్న 33 ప్రజారోగ్య విభాగాలను బలోపేతం చేస్తారు. ప్రవేశ ద్వారాల దగ్గర.. అంటే విమానాశ్రయాల్లో 32, నౌకాశ్రయాల్లో 11,

## ఆరోగ్య మౌలిక సదుపాయాలు ఎలా మెరుగవుతాయి



**₹ 35,000 కోట్లు**

కొవిడ్-19 టీకా మందు కోసం కేటాయించారు



**3382** తాలూకా స్థాయి ప్రజారోగ్య యూనిట్లు 11 రాష్ట్రాలలో ఉన్నాయి

**28,812**

మొత్తం గ్రామీణ, పట్టణ ప్రాంత ఆరోగ్య, శ్రేయో కేంద్రాలను పిఎం 'ఆత్మనిర్భర్ భారత్' యోజన కింద ఏర్పాటు చేస్తారు.



- 11 రాష్ట్రాలలోని అన్ని జిల్లాల్లోనూ సమీకృత ప్రజారోగ్య లేబరేటరీలు ప్రారంభమవుతాయి.
- దేశమంతటా కొత్తగా పుట్టుకొచ్చే వ్యాధులను గుర్తించి శోధించేలా ఒక చట్టానికి రూపకల్పన చేస్తారు.

రోడ్డు మార్గాల్లో 7 చోట్ల ఈ విభాగాలు పెడతారు. 15 ఆరోగ్య అత్యవసర కేంద్రాలు, రెండు సంచార ఆస్పత్రులు ఏర్పాటు చేస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కోసం ఆగ్నేయాసియా ప్రాంతపు ప్రాంతీయ పరిశోధనా వేదిక కూడా దేశంలో ఏర్పాటవుతుంది.

**₹64,180** కోట్లు 'పిఎం ఆత్మనిర్భర్ స్వస్థ్ భారత్ యోజన' కింది ఆరేళ్లలో ఖర్చు చేస్తారు

**4** జాతీయ వైరాలజీ సంస్థలు ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం పూణెలో ఒక్కటి మాత్రమే ఉంది. బయో సేఫ్టీ మూడో శ్రేణి లాబ్ లు 9 నిర్మిస్తారు.

**05** జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్ర (ఎన్.సి.డి.ఎస్) ప్రాంతీయ శాఖలు

**20** మెట్రోపాలిటన్ ఆరోగ్య నిఘా విభాగాలు



### ఆయుష్ బడ్జెట్ పెంపు

ఆయుష్ మంత్రిత్వ శాఖకు ఈ బడ్జెట్ లో రూ. 2,970 కోట్లు కేటాయించారు. ఇది నిరుటి కంటే రూ. 848 కోట్ల పెంపు

ఆరోగ్యరంగంలోనూ పరిశోధనను ప్రోత్సహిస్తారు. న్యూమోకాకల్ (శ్వాససంబంధ) టీకా దేశవ్యాప్తంగా అందుబాటులోకి వస్తుంది.

మరో రెండు కరోనా టీకా మందుల కోసం పరిశోధన సాగుతూ ఉంది.

*కొవిడ్-19 టీకా కోసం రూ. 35,000 కోట్లు కేటాయించారు. అవసరమైతే మరిన్ని నిధులు కేటాయిస్తామని ఆర్థికమంత్రి చెప్పారు. ప్రస్తుతం భారత్ లో వాడకానికి రెండు టీకాలకు ఆమోదం ఉందని, త్వరలో మరో రెండు కూడా ఆమోదం పొందే అవకాశం ఉందని చెప్పారు. టీకామందు కోసం 100 కు పైగా దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి.*

### 'పిఎం ఆత్మనిర్భర్ స్వస్థ్ భారత్' యోజన ప్రారంభం

ఈ బడ్జెట్ కేంద్ర ప్రాయోజిత పథకం 'పిఎం ఆత్మనిర్భర్ స్వస్థ్ భారత్' యోజన ను ప్రతిపాదించింది. ఇది ఇప్పుడున్న నేషనల్ హెల్త్ మిషన్ కు అదనం. ఈ పథకం మీద రూ. 64,180 కోట్లు వెచ్చిస్తారు. దీనికింద ప్రాథమిక, ద్వితీయ, తృతీయ శ్రేణి ఆరోగ్య వ్యవస్థల సామర్థ్యాన్ని మెరుగు పరుస్తారు.

### 50,000 మంది పిల్లల ప్రాణాలు కాపాడే న్యూమోకాకల్ టీకా మందు

స్వదేశీ తయారీ న్యూమోకాకల్ టీకామందు దేశవ్యాప్తంగా అందుబాటులోకి వస్తుంది. దీనివలన 50,000 మంది పిల్లల ప్రాణాలు కాపాడవచ్చు. ప్రస్తుతం ఈ టీకాల కార్యక్రమం ఐదు రాష్ట్రాల్లో నడుస్తోంది. ■



# ఎంఎస్ఎంఇ రంగానికి ప్రోత్సాహం

**ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించే క్రమంలో ఎంఎస్ఎంఇ రంగానికి బడ్జెట్ లో రూ.15,700 కోట్లు కేటాయించారు. ఇది నిరుటి బడ్జెట్ కు రెట్టింపు.**




**05** | కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి

జౌళి రంగాన్ని శక్తిమంతం చేస్తూ 7 కొత్త టెక్స్ టైల్స్ మెగా పార్క్ లు నిర్మిస్తారు

వచ్చే ఐదేళ్లలో 13 రంగాలకు ఉత్పత్తితో అనుసంధానమైన ప్రోత్సాహకాల పథకానికి రూ. 1.97 లక్షల కోట్లు వెచ్చిస్తారు.


**74%** వరకు బీమా రంగంలో విదేశీ ప్రత్యక్షపెట్టుబడుల పరిమితిని పెంచుతారు

ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావించే ఎంఎస్ఎంఇ రంగం కరోనా సంక్షోభంలో ఘోరంగా దెబ్బతిన్నది. బహుశా ఈ కారణంగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ బడ్జెట్ లో ఈ రంగానికి భారీ ఊరట కల్పించారు. ప్రభుత్వం మరో మారు ఎంఎస్ఎంఇ నిర్వచనాన్ని సవరించింది. పెట్టుబడి పరిమితి టర్నోవర్ పరిమాణం ఆధారంగా కొత్త నిర్వచనం ఇచ్చింది. 2020 జూన్ లో ఒకసారి నిర్వచనాన్ని మార్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుత నిర్వచనం ప్రకారం చిన్న సంస్థల మూలధన అర్హతను రూ. 50 లక్షల నుంచి రూ. 2 కోట్లకు పెంచారు. దీనివలన దాదాపు 2 లక్షల కంపెనీలు లబ్ధి పొందుతాయి. ప్రభుత్వం డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధ, యాంత్రిక అభ్యసనం ఆధారంగా 2021-22 లో ఎంసిఎ21 వెర్షన్ 3.0 ను ప్రారంభిస్తోంది. ఈ-సెక్యూరిటీ, ఈ-న్యాయనిర్ణయం, ఈ-కన్సల్టేషన్, చర్యల యాజమాన్యం కోసం ఇందులో కొత్త మాడ్యూల్స్ ఉంటాయి. ఆర్థిక పురోగతి ఎంఎస్ఎంఇ ల వాటా 30% నుంచి 40% కు పెంచాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. అదే విధంగా ఎగుమతులలో వీటి వాటాని 48% నుంచి 60% కు పెంచాలనుకుంటోంది. మదుపుదారులను కాపాడేందుకు మొదటిసారిగా ఒక ఇన్వెస్టర్ చార్టర్ ను తీసుకువచ్చే ప్రతిపాదన ఉంది. స్టార్టప్ సంస్థల పన్ను విరామం అర్హత కాలాన్ని మరో ఏడాది పొడిగించారు. ఇనుము, దానికి సంబంధించిన ముడి పదార్థాల మీద కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. భారత సౌర విద్యుత్ సంస్థలో రూ. 1,000 కోట్లు, భారత పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థలో రూ. 1500 కోట్లు మూలధనంలో పెట్టుబడిగా పెడతారు. ■

**సుంకం లేని వస్తువుల దిగుమతుల మీద మినహాయింపులను హేతుబద్ధం చేసి దుస్తులు, తోలు వస్తువులు, హస్తకళాకృతుల ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇచ్చారు**

# పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాలకు ప్రోత్సాహకాలు


**జాతీయ విద్యావిధానం అమలు పై ప్రత్యేక దృష్టి; నైపుణ్య ఆధారిత విద్య అభివృద్ధికి అనేక కొత్త కార్యక్రమాలు అమలు చేస్తారు**



**₹50,000** | కోట్ల అంచనాతో నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్

**750**

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు



**15,000**

పాఠశాలలను జాతీయ విద్యా విధానం కింద శక్తిమంతం చేస్తారు.

జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) అమలు చేయటం మీద ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. జాతీయ విద్యా విధానం ప్రకారం పాఠశాలల మౌలిక వసతులు పెంచటంతోబాటు నాణ్యమైన విద్యకు ప్రాధాన్యమిస్తారు. ప్రభుత్వం ప్రధానంగా నైపుణ్య ఆధారిత విద్య మీదనే ఎక్కువ దృష్టి పెడుతోంది. లేహ్ నగరంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు ప్రకటన కూడా వెలువడింది. ఉన్నత విద్యను మెరుగు పరచటానికి ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు చట్టం తీసుకురావాలని కూడా ఈ బడ్జెట్ లో ప్రతిపాదించారు. బోధన, అభ్యసనాలకు అండగా నిలిచేలా నేషనల్ డిజిటల్ ఎడ్యుకేషనల్ ఆర్కిటెక్చర్ ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా ప్రణాళికకు, పాలనకు, నిర్వహణాపరమైన కార్యకలాపాలకు సహకారిగా ఉంటుంది. ప్రభుత్వపాలన, విధాన నిర్ణయాలకు సంబంధించిన సమాచారం మొత్తం అన్ని ప్రధాన భారతీయ భాషల్లో అందుబాటులో ఉంచేందుకు జాతీయ భాషా అనువాద మిషన్ ఒకటి ప్రారంభిస్తారు.

**గిరిజన ప్రాంతాల్లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ యూనిట్ ధరను రూ. 38 కోట్లకు, క్లిష్టమైన కొండ ప్రాంతాల్లో రూ. 48 కోట్లకు పెంచారు.**

షెడ్యూల్డు కులాల విద్యార్థుల పోస్ట్-మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం కొనసాగుతుంది. ప్రభుత్వం యువతలో నైపుణ్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోంది. యుఎఇ, జపాన్ దేశాల సహకారంతో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం ద్వారా పారిశ్రామిక, వృత్తివిద్యా నైపుణ్యాలు, మెలకువలు, పరిజ్ఞానం బదలాయించుకోవటం సాధ్యమవుతుంది. ■

వ్యవసాయం

# బలమైన వ్యవసాయ మౌలిక సదుపాయాల కోసం



**ఉత్పత్తి ధరకు ఒకటిన్నర రెట్లు దాకా రైతులకు కనీస మద్దతు ధర అందే అవకాశం; 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయాలని నిర్ణయం**




**ప్రత్తి దిగుమతిపై సుంకం పెంపు**



వ్యవసాయ రుణ లక్ష్యం రూ. 16.5 లక్షల కోట్లకు పెంపు

సూక్ష్మ నీటిపారుదల నిధి రెట్టింపు చేసి రూ. 10,000 కోట్లకు పెంపు

ఐదు ప్రధాన ఫిషింగ్ హార్బర్లు - కొచ్చి, చెన్నై, విశాఖపట్టణం, పారాదీప్, పెటుఘాట్ లను ఆర్థిక కార్యకలాపాల కేంద్రాలుగా తీర్చిదిద్దుతారు.

భారత దేశానిది ప్రధానంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ. ఈ రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది సాధారణ బడ్జెట్ లో అనేక కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తూ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వకు శీతల గిడ్డంగులు, ఆహార శుద్ధి విభాగాలు, రవాణా తదితర సౌకర్యాలు మెరుగు పరచటం ద్వారా వ్యవసాయ రంగ మౌలిక వసతులను పెంచాలని నిర్ణయించారు. మెరుగైన వసతుల కోసం వ్యవసాయ మౌలిక వసతుల నిధి నుంచి ఎపిఎంసి మండీలు అభివృద్ధి చేస్తారు. 2021-22 బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి రూ.1.48 లక్షల కోట్లు కేటాయించారు. ఎఫ్.పి.ఒ లను ప్రోత్సహించటం ద్వారా చిన్న రైతుల ఆదాయానికి తోడ్పాటు లభిస్తుంది. ఆపరేషన్ గ్రీన్ పథకం కింద 22 రకాల నిల్వ ఉండని వ్యవసాయోత్పత్తులు జోడించటం ద్వారా వ్యవసాయ, అనుబంధ ఉత్పత్తుల విలువ పెంచటానికి పూనుకున్నారు. తమిళనాడులో బహుళార్థసాధక సముద్రగడ్డి పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. ఇది సముద్రపు గడ్డి పెంపకానికి దోహదం చేస్తుంది. గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 40,000 కోట్లు ఖర్చు చేస్తారు. తేయాకు తోటల కార్మికుల అభివృద్ధి కోసం రూ. 1,000 కోట్లు కేటాయించారు. ఆన్ లైన్ వ్యాపార వేదిక ఈ-నామ్ కు మరో వెయ్యికి పైగా మండీలను జోడిస్తున్నారు. ■

**గ్రామీణాభివృద్ధితోబాటు మత్స్యసంపద, ఉద్యానవన పంటల మీద దృష్టి సారించటం. స్వామిత్వ పథకాన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలు చేయటం**

రక్షణ

# రక్షణ రంగ బడ్జెట్ రూ. 4.78 లక్షల కోట్లకు పెంపు

**ఆధునీకరణకు పెద్దపీట వేస్తూ రక్షణ రంగంలో మూలధన వ్యయం 19% పెంచారు**



**₹4.78**

లక్షల కోట్ల రక్షణ రంగ బడ్జెట్. 2014 లో అది రూ. 2.29 లక్షల కోట్లు మాత్రమే

**18.75%**

బడ్జెట్ పెంపుదలతో సాయుధ దళాల ఆధునీకరణ

**100**

కొత్త సైనిక పాఠశాలల ప్రారంభం

రక్షణ రంగ ఆధునీకరణకు కేంద్ర బడ్జెట్ చరిత్రాత్మక స్థాయిలో పెద్దపీట వేసింది. రక్షణ రంగ పెట్టుబడి వ్యయాన్ని 18.75% పెంచింది. గత 15 ఏళ్లలో రక్షణ రంగ మూలధన వ్యయం ఈ స్థాయిలో ఎప్పుడు పెరగలేదు. రక్షణ రంగ కేటాయింపులు 2021-22 ఆర్థిక సంవత్సరానికి రూ. 4,78,195.62 కోట్లకు పెరిగాయి.

- ఆధునీకరణకు, మౌలిక సదుపాయాల కల్పనకు మూలధన వ్యయం కింద కేటాయించిన మొత్తాన్ని 2021-22 సంవత్సరానికి రూ. 1,35,060.72 కోట్లకు పెంచారు. ఇది నిరుటి కంటే 18.75%, 2019-20 కంటే 30.62% పెంచినట్టు లెక్క.
- రక్షణ మంత్రిత్వశాఖలో అన్ని సేవలకూ కలిపి ( పెన్షన్లు మినహా) 2021-22 కోసం కేటాయించింది రూ. 3.62.345.62 కోట్లు. ఇది 2020-21 ఆర్థిక సంవత్సరం కంటే రూ. 24,792.62 కోట్లు అధికం.

**రక్షణ రంగంలో పరిశోధనను ప్రోత్సహించేందుకు డి.ఆర్.డి.ఒ కు మూలధన కేటాయింపు పెంచారు. సరిహద్దు మౌలిక సదుపాయాల పెంపుకు చర్యలు తీసుకున్నారు.**

- నిర్వహణ వ్యయం అవసరాల కోసం జీతం కాని ఆదాయం కింద కేటాయింపును రూ. 54,624.67 కోట్లకు పెంచారు. ఇది 2020-21 సంవత్సరం కంటే 6 శాతం ఎక్కువ.
- డి.ఆర్.డి.ఒ కు మూలధన కేటాయింపు రూ. 11.375.5 కోట్లకు పెంచారు.
- సరిహద్దు రహదారుల సంస్థ (బి.ఆర్.ఒ) కు కేటాయింపు రూ. 6004.08 కోట్లకు పెంచారు. ఇది గత సంవత్సరం కంటే 7.48% పెంపు. ■

# నూతన దశాబ్దిలో భారతదేశం స్వయంసమృద్ధి సాధించడానికి బడ్జెట్ పునాదిగా ఉంటుంది : ఆర్థిక శాఖ మంత్రి

'ఆత్మనిర్భరత', ఇది 130 కోట్ల మంది భారతీయుల అభిలాష. ఈ పదాన్ని ఆక్స్ ఫర్డ్ నిఘంటువు 2020లో హిందీ పదంగా గుర్తించింది. భారతదేశ చరిత్రలో తొలిసారిగా దేశాన్ని స్వయంసమృద్ధం చేయాలన్న లక్ష్యంతో తొలిసారిగా బడ్జెట్ కు రూపకల్పన జరిగిందని చెప్పుకోవచ్చును. ఈ బడ్జెట్ గత బడ్జెట్లతో పోల్చిచూస్తే ఏ విధంగా భిన్నంగా ఉందంటూ న్యూ ఇండియా సమాచార్ కన్సల్టింగ్ ఎడిటర్ సంతోష్ కుమార్ అడిగిన ప్రశ్నలకు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానాలు ఇచ్చారు.

> **"మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ పూర్తి కావడానికి అయిదు సంవత్సరాలు పట్టవచ్చు. అయితే, ఉపాధి అవకాశాలు వెంటనే లభిస్తాయి. ఇది ఆర్థిక వ్యవస్థకు జవసత్వాలను ఇస్తుంది."**



**ప్ర 'ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రకటించిన తరవాత వచ్చిన తొలి బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ భారతదేశ స్వయం సమృద్ధికి ఏవిధంగా తోడ్పడుతుంది?**

**జ** స్వయం సమృద్ధి అనేది భారతదేశానికి కొత్త కాదు. పూర్వం భారతదేశం అనేక విధాలుగా స్వయంసమృద్ధి సాధించి ప్రపంచ వ్యాపార రంగానికి తలమానికంగా నిలిచింది. తమ శక్తిసామర్థ్యాలను, నైపుణ్యాలను గుర్తించిన 130 కోట్ల భారతీయుల భావన 'ఆత్మనిర్భర్ భారత్'. 2020 మే నెలలో ప్రభుత్వం తొలిసారిగా 'ఆత్మనిర్భర్ భారత్' (ఎ.ఎన్.బి) ప్యాకేజీ 1.0ని ప్రకటించింది. ఆ తరువాత మరో రెండు ప్యాకేజీలను (ఎ.ఎన్.బి 2.0, ఎ.ఎన్.బి 3.0) ప్రకటించడం జరిగింది. ప్రధాన మంత్రి నేతృత్వంలో సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతున్న వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మేము కార్యక్రమాలకు రూపకల్పన చేశాము. 'ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన', ఆ తరువాత ప్రకటించిన మూడు ఎ.ఎన్.బిలు అయిదు మినీ బడ్జెట్లతో సమానంగా వున్నాయి. నిర్మాణాత్మక సంస్కరణల అమలును 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం మరింత వేగవంతం చేసింది.

“ కొవిడ్ టీకా కోసం బడ్జెట్ లో 35,000 కోట్ల రూపాయలను కేటాయించాం. ఈ మొత్తం ఈ ఏడాదికి మాత్రమే. ఇంకా ఎక్కువ నిధులు అవసరమైతే వాటిని కూడా కేటాయించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ”

**ప్రశ్న జవాబు**

**బడ్జెట్ రూపకల్పనలో మీ ప్రాధాన్యతలు ఏవి?**

**బడ్జెట్ ప్రతిపాదనలకు ఆరు మూల స్తంభాలు ఆదారంగా రూపొందాయి:**

- ఆరోగ్యం మరియు సంక్షేమం
- భౌతిక మరియు ఆర్థిక పెట్టుబడి (మూలధనం), మౌలిక సదుపాయాలు
- ఆకాంక్షలకు నెలవైన భారతదేశంలో సమీకృతాభివృద్ధి
- మానవవనరులను అభివృద్ధి చేయడం
- నూతన ఆవిష్కరణలు మరియు పరిశోధనాభివృద్ధి
- తక్కువ ప్రమేయం ఉన్న ప్రభుత్వం, సమర్థవంతమైన పాలన

**ప్ర రైతులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఈ బడ్జెట్ నుంచి ఈ వర్గాలు ఏమి ఆశించవచ్చును ?**

**జ** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి వుంది. ప్రధాన మంత్రి 'స్వామిత్వ' పథకాన్ని ప్రవేశపెట్టారు. దీని కింద గ్రామాల్లోని ఆస్తుల యజమానులకు 'హక్కుల రికార్డులు' జారీచేయడం జరుగుతుంది. ఇప్పటివరకు, 1,241 గ్రామాలలో 1.80 లక్షల యజమానులకు ఈ పత్రాలు అందించారు. ఈ పథకాన్ని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు విస్తరించాలని నేను ఇప్పుడు ప్రతిపాదించాను. 2021-22 ఆర్థిక సంవత్సరానికి నేను వ్యవసాయ రుణ లక్ష్యాన్ని రూ 16.5 లక్షల కోట్ల రూపాయాలకు పెంచాను. పశుసంవర్ధక, పాడి, మత్స్యరంగాలకు మరింత ఎక్కువగా రుణాలను అందించే అంశంపై మేము దృష్టి సారించాము. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధికి చేస్తున్న కేటాయింపులను 30,000 కోట్ల రూపాయల నుంచి 40,000 కోట్ల రూపాయలకు పెంచుతున్నాము. 5,000 కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ తో సూక్ష్మ నీటిపారుదల నిధి ఏర్పాటయింది. ఇప్పుడు మరో 5,000 కోట్ల రూపాయలను కేటాయించి దీనిని రెట్టింపు చేయాలను నేను ప్రతిపాదించాను.

వ్యవసాయం దాని అనుబంధ ఉత్పత్తులకు విలువ ఆధారితను కల్పించి వాటి ఎగుమతులను పెంచడానికి ప్రస్తుతం టమోటాలు, ఉల్లిపాయలు మరియు బంగాళాదుంపలకు వర్తిస్తున్న 'ఆపరేషన్ గ్రీన్ స్కీమ్' పరిధిని విస్తరించి దీనిలో 22 త్వరగా పాడైపోయే ఉత్పత్తులను చేర్చుతున్నాము. ఈ-నామ్ తో వ్యవసాయ మార్కెట్ వ్యవస్థలో పారదర్శకత, పోటీతత్వం పెరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇ-నామ్ లో మరో 1,000 మండీలను అనుసంధానిస్తాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధిని ఎపిఎంసిలకు అందుబాటులోకి తీసుకొస్తాము.

అసంఘటిత శ్రామిక శక్తి ముఖ్యంగా వలస కార్మికుల సంక్షేమం కోసం సాగుతున్న ప్రయత్నాలలో భాగంగా గిగ్, భవనం మరియు నిర్మాణ కార్మికులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడానికి ఒక పోర్టల్ ను ప్రారంభించాలని నేను ప్రతిపాదించాను. అన్ని వర్గాల కార్మికులకు కనీస వేతనాలను వర్తింపచేయడమే కాకుండా వారిని ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పరిధిలోకి తీసుకుని రావడం జరుగుతుంది. తగిన రక్షణతో మహిళలు అన్ని తరగతుల్లో మరియు నైట్ షిఫ్టులలో పని చేయడానికి అనుమతిస్తారు.

**ప్ర యువశక్తి గురించి ప్రధానమంత్రి తరచుగా ప్రస్తావిస్తూ, వారు 'ఆత్మనిర్భర్ భారత్' లో ప్రధాన పాత్ర పోషించాలని అంటున్నారు. ఈ రంగానికి బడ్జెట్ లో ఎంత ప్రాధాన్యం ఇచ్చారు?**

**జ** ప్రభుత్వం యువతకు మరింతగా శిక్షణా సౌకర్యాలను పొందడానికి అవకాశం కల్పించే విధంగా అప్రెంటిస్ షిప్ చట్టాన్ని సవరించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. విద్య పూర్తయిన తరువాత కూడా శిక్షణ పొందడానికి, ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేట్లు డిప్లొమాలు కలిగివున్నవారికి శిక్షణ కల్పించే విధంగా ప్రస్తుతం అమలులో వున్న జాతీయ అప్రెంటిస్‌షిప్ శిక్షణా పథకం (ఎన్ఎటిఎస్) లో మార్పులు తీసుకుని వస్తాం. దీనికోసం 3,000 కోట్ల రూపాయలకు

**ఈ ప్రభుత్వం దీర్ఘకాల విధానాలకు రూపకల్పన చేస్తున్నది. ఇది ఫలితాలను ఇస్తోంది. దీనిని కొనసాగించవలసి ఉంటుంది.**

పైగా కేటాయిస్తాం. నైపుణ్య అర్హతలను నిర్దేశించి, వాటిని విశ్లేషించి సర్టిఫికెట్లను జారీ చేసిన తరువాత వారికి ఉపాధి కల్పించడానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తో కలసి ఒక కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించాము.

జపాన్ నుంచి పారిశ్రామిక, వృత్తి నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ కోసం జపాన్ తో కలసి శిక్షణ అంతర శిక్షణా కార్యక్రమాన్ని (టిఐటిపి) నిర్వహిస్తున్నాము. మరికొన్ని దేశాలతో కలసి ఇటువంటి కార్యక్రమాలను అమలు చేయాలన్న ప్రతిపాదన ఉంది.

భారత ఉన్నత విద్యా కమిషన్ ను నెలకొల్పడానికి వీలు కల్పించే చట్టాన్ని ఈ ఏడాది ప్రవేశపెడతాము. ప్రమాణాలు, గుర్తింపు నియంత్రణ మరియు నిధుల కేటాయింపును ఈ కమిషన్ పర్యవేక్షణలో జరుగుతాయి. ప్రభుత్వ సహకారంతో అనేక పట్టణాలలో వివిధ పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు నడుస్తున్నాయి. ఈ సంస్థలు మరింత సమర్థవంతంగా పనిచేసేలా చూడడానికి చర్యలను అమలు చేస్తాము. గుర్తింపును కొనసాగిస్తూనే వీటిని కమిషన్ పరిధి లోనికి తీసుకు వస్తాము. దీనికోసం ప్రత్యేక నిధులను కేటాయిస్తాము. లడఖ్ లో ప్రజలకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి లేహ్ లో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

**ప్ర కరోనా వైరస్ వల్ల దెబ్బతిన్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల రంగానికి సహకారం అందిస్తున్నారు. ఈ బడ్జెట్ లో ఈ రంగం కోసం ఎటువంటి ప్రత్యేక చర్యలను అమలు చేస్తున్నారు?**

**జ** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల రంగాన్ని ఆదుకోవడానికి మేము అనేక చర్యలను అమలు చేస్తున్నాము. గతంతో పోల్చి చూస్తే ఈ రంగానికి నేను నిధులను రెండింతలు ఎక్కువ చేసి రూ. 15,700 కోట్ల రూపాయలు కేటాయించాను.

**ప్రశ్న జవాబు**

**రక్షణ శాఖ మంత్రిగా ఆ తరువాత ఇప్పుడు ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేస్తున్న తొలి మహిళ మీరు. ఈ బడ్జెట్ వల్ల నవభారతావని మహిళలకు ఎటువంటి ప్రయోజనాలు కలుగుతాయి?**

ఎనిమిది కోట్ల కుటుంబాలకు ప్రయోజనం కలిగించిన ఉజ్వల పథకాన్ని మరో కోటి కుటుంబాలకు వర్తింపచేస్తాము. తగిన రక్షణతో మహిళలు అన్ని తరగతుల్లో మరియు నైట్ షిఫ్టులలో పని చేయడానికి అనుమతిస్తాము. అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో తేయాకు తోటలలో పని చేస్తున్న వారికి ముఖ్యంగా మహిళల సంక్షేమం కోసం 1,000 కోట్ల రూపాయలను కేటాయించాలని ప్రతిపాదించాము. "స్టాండ్ అప్ ఇండియా" పథకం కింద మరింత ఎక్కువగా రుణాలను అందించడానికి మార్జిన్ మనీ శాతాన్ని 25 నుంచి 15కి తగ్గించాలని ప్రతిపాదించాము.

**ప్ర విధాన సంస్కరణల ద్వారా 'సులభతర జీవనాని'కి ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తున్నది. దీనికోసం ఈ బడ్జెట్ లో ఎటువంటి సంస్కరణలను ప్రతిపాదించారు? వీటివల్ల ఎలాంటి ప్రయోజనం కలుగుతుంది?**

**జ** 'జల్ జీవన్ మిషన్ (పట్టణ)'ను ప్రారంభిస్తాము. 4,378 పట్టణ స్థానిక సంస్థలలో 2.86 కోట్ల గృహాలకు కొళాయిల ద్వారా రక్షిత మంచి నీటిని సరఫరా చేయడం, 500 అమృత్ నగరాల్లో ద్రవ వ్యర్థాలను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో 2,87,000 కోట్ల రూపాయల వ్యయంతో దీనిని అయిదు సంవత్సరాలపాటు అమలు చేస్తాము.

పట్టణ స్వచ్ఛ భారత్ మిషన్ 2.0ని 2021-26 లలో అయిదు సంవత్సరాలపాటు 1,41,678 కోట్ల ఖర్చుతో అమలు చేస్తాము. వాయు కాలుష్య సమస్యను పరిష్కరించడానికి 10 లక్షలకు మించి జనాభా కలిగి వున్న 42 పట్టణ ప్రాంతాలకు 2,217 కోట్ల రూపాయలను కేటాయించాలని బడ్జెట్ లో ప్రతిపాదించాము.

దీనితోపాటు, రానున్న మూడు సంవత్సరాలలో మరో 100

ఆరోగ్య రంగంలో పౌష్టికాహారం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది. సమగ్ర విధానాల ద్వారా మాత్రమే దీనిని సాధించడానికి అవకాశం కలుగుతుంది.



"

**అన్ని తరగతులకు చెందిన కార్మికులకు కనీస వేతనాలను చెల్లించి వారిని ఉద్యోగుల రాజ్య బీమా సంస్థ పరిధిలోని తీసుకుని రావడం జరుగుతుంది. తగిన రక్షణతో నైట్ షిఫ్టులలో పని చేయడానికి మహిళలను అనుమతిస్తాము.**

**-నిర్మలా సీతారామన్**

జిల్లాలను నగర గ్యాస్ సరఫరా వ్యవస్థలో చేరుస్తాము.

కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూ, కాశ్మీర్ లో గ్యాస్ పైప్ లైన్ నిర్మాణాన్ని చేపడతాము. రహదారులు, రైల్వే, మెట్రో రవాణా రంగాలలో భారీ ప్రాజెక్టులను చేపడతాము. మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్ లో పెద్ద పీట వేశాము.

**ప్ర** **రాజకీయాల్లో ఇంతవరకు ఆరోగ్య రంగానికి తగినంత ప్రాధాన్యత లభించలేదు. అయితే, ఈసారి ప్రభుత్వం సార్వత్రిక ఆరోగ్య రక్షణకు 'పిఎంజె ఆయుష్మాన్ భారత్ యోజన' ద్వారా ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చింది. ఆరోగ్యవంతమైన భారతదేశాన్నిసృష్టించి సాధికారత కల్పించడానికి ఈ బడ్జెట్ ఎంతవరకు దోహదపడుతుంది?**

**జ** ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఈ బడ్జెట్ లో కేటాయింపులను ఎక్కువ చేశాము. వ్యాధుల నివారణ, చికిత్స మరియు సంక్షేమ రంగాలను మరింత పటిష్ఠం చేసే అంశంపై దృష్టి సారించాము. 64,180 కోట్ల రూపాయలతో ఆరు సంవత్సరాలపాటు కేంద్ర నిధులతో 'పిఎం ఆత్మనిర్భర్ స్వస్థ్ భారత్ యోజన' పథకం అమలు చేస్తాము. ప్రాథమిక, ద్వితీయ, ప్రాంతీయ ఆరోగ్య వ్యవస్థలను దీని ద్వారా మరింత పటిష్ఠం చేసి కొత్త వ్యాధులను గుర్తించి వాటిని నివారించడానికి కృషి జరుగుతుంది. ఇంతవరకు అయిదు రాష్ట్రాలలో మాత్రమే ఇస్తున్న న్యుమోకాకల్ టీకా ను దేశంలో అన్ని ప్రాంతాలలో ఇస్తాము. 2021-22 బడ్జెట్ లో కొవిడ్-19 టీకా కోసం 35,000 కోట్ల రూపాయలను కేటాయించాము. ఆరోగ్యం, శ్రేయస్సు కోసం బడ్జెట్ ప్రతిపాదనలలో 94,452 కోట్ల రూపాయలను కేటాయించగా, 2021-22 బడ్జెట్ లో 2,23,846 కోట్ల రూపాయలను కేటాయించాము. కేటాయింపులు 137 శాతం పెరిగాయి.

**ప్ర** **డిజిటల్ ఆర్థిక వ్యవస్థ సాధనకు ప్రభుత్వం రూపొందించిన కార్యాచరణ ఏమిటి? దీనిని సాధించడానికి ఎటువంటి చర్యలను తీసుకుంటున్నారు?**

**జ** ఇటీవల కాలంలో డిజిటల్ చెల్లింపులు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటిని మరింత ఎక్కువ చేయడానికి బడ్జెట్ లో 1,500 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. డిజిటల్ విధానంలో చెల్లింపులను ఈ పథకం ప్రోత్సహిస్తుంది. ■

# నాల్గవ పారిశ్రామిక విప్లవం:

# మానవాళి లబ్ధికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడానికి భారతదేశం సిద్ధంగా ఉంది




డిజిటలైజేషన్ విధానం నాల్గవ పారిశ్రామిక విప్లవానికి ఆధారంగా ఉంది. ఇందుకోసం భారతదేశం గత ఆరు సంవత్సరాలలో ఒక బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించి సమాజంలో పేదలు అణగారిన వర్గాల జీవన స్థితిగతులను మెరుగు పరచడానికి దీనిని ఉపయోగించవచ్చునని దావోస్ లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

నూతన భారతదేశ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో నాల్గవ పారిశ్రామిక విప్లవం సాధించడానికి జరుగుతున్న ప్రయత్నాలు దేశానికి, దేశ ప్రజలకు ఒక వరంగా మారాయి. కనీస మౌలిక సదుపాయాలు ఏమేరకు అభివృద్ధి చెందాయన్న అంశంపై దీని విజయం ఆధారపడి ఉంటుంది. దేశంలో లభిస్తున్న సదుపాయాలతో భారతదేశం పెట్టుబడిదారుల స్వర్గధామంగా మారింది. 2021, జనవరి 28వ తేదీన దావోస్ లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశంలో పాల్గొన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాపారం సాగించడానికి 'భారతదేశం ఆమోదయోగ్యమైన స్నేహపూర్వక వాతావరణాన్ని' అందిస్తున్నదని, స్వయం సమృద్ధి సాధించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచీకరణకు దోహదపడతాయని పేర్కొన్నారు.

**ప్రపంచంలో ప్రముఖ 400 సంస్థల సమక్షంలో నవ భారతాన్ని నిర్మిస్తామని ప్రధాన మంత్రి ప్రతిజ్ఞ**

ప్రధాన మంత్రి ప్రసంగం కోసం ఈ క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయండి

# పారిశ్రామిక ప్రముఖులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశ్నోత్తరాలు

### 'ఆత్మనిర్భర్ భారత్' పై సీమెన్స్ అధ్యక్షుడు, సిఇఒ జో కేసర్ ఒక ప్రశ్నను అడిగారు.

'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమంపై కేసర్ కు నరేంద్ర మోదీ వివరించారు. భారతదేశాన్ని ఉత్పత్తి ఎగుమతుల కేంద్రంగా అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలలో ఒకటని మోదీ పేర్కొన్నారు. దీనికోసం, ప్రభుత్వం కార్పొరేట్ పన్ను, జి.ఎస్.టి లను తగ్గించింది. పన్ను విధానాన్ని కూడా సులభతరం చేసింది. కార్మిక చట్టాలను సరళీకృతం చేయడం వల్ల వ్యాపారాలను సులువుగా చేయవచ్చును. ఇందుకోసం కంపెనీల చట్టంలో మార్పులు తీసుకుని రావడం జరిగింది. 26 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తితో కూడిన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథక ప్రయోజనాలను వినియోగించుకోవాలని ప్రపంచ ప్రముఖులకు ప్రధాన మంత్రి పిలుపు ఇచ్చారు.

### మౌలిక సదుపాయాల కల్పన కోసం చేపట్టిన ప్రాజెక్టులపై ఎబిబి సిఇఒ బెజార్న్ రోసిన్గ్రెన్ ప్రశ్నసంధించారు

అభివృద్ధి సాధించడానికి తప్పనిసరిగా మౌలిక సదుపాయాలను కల్పించవలసి ఉంటుందని గుర్తించిన ప్రభుత్వం గత ఆరు సంవత్సరాలుగా ఈ అంశానికి ప్రాధాన్యత

**నూతన శక్తి సామర్ధ్యాలు సమకూర్చుకుని భారత్ అభివృద్ధిపై విశ్వాసంతో ఉంది**

ఇస్తోంది. గత ఆరు సంవత్సరాలలో భారతదేశం 57,000 కిలో మీటర్ల పొడవు రహదారులను అభివృద్ధి చేసింది. 58 శాతం రైల్వేలైన్ల విద్యుద్దీకరణ చేయడంతో పాటు 36 గెగావాట్ల విద్యుత్ ను అదనంగా ఉత్పత్తి

**21వ శతాబ్దంలో భారతదేశం కీలక పాత్ర పోషిస్తుందని 2018లో దావోస్ లో ప్రధాన మంత్రి చేసిన ప్రకటన కరోనా క్లిష్ట సమయంలో కార్యరూపం దాల్చడాన్ని ప్రపంచం గమనిస్తోంది**

చేయడం జరుగుతోంది. బెజార్న్ రోసిన్గ్రెన్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన ప్రధాన మంత్రి దేశంలో అమలు జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టుల ప్రగతిని వివరించారు. మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి రానున్న అయిదు సంవత్సరాలలో దేశంలో 1.5 ట్రిలియన్ అమెరికా డాలర్ల విలువ చేసే ప్రాజెక్టులను అమలు చేస్తామని వివరించారు. ఆర్థిక మండళ్లను అనుసంధానం చేయడానికి బహుళ ప్రయోజన రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడానికి మాస్టర్ ప్లాన్ కు రూపకల్పన చేశామని అన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా భారతదేశంలో ఎఫ్.డి.ఐ లలో 13 శాతం పెరుగుదల ఉందని అన్నారు.

### మాస్టర్ కార్డ్ సిఇఒ అజయ్ ఎస్ బంగా భారతదేశంలో నగదు లభ్యతపై ప్రశ్న అడిగారు

బంగాకు సమాధానం ఇచ్చిన ప్రధాన మంత్రి ఇటీవల కాలంలో భారతదేశంలో లభిస్తున్న నగదు లభ్యత అంశాన్ని వివరించి ఎంఎస్ఎంఇ రంగాన్ని పటిష్టం చేయడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనేక కోట్ల మంది ప్రజల ఖాతాలలోకి నేరుగా నగదును జమ చేయడం జరుగుతున్నదని, బ్యాంకులకు వెళ్లకుండా ఈ మొత్తాలను వారు వినియోగించుకుంటున్నారని వివరించారు. రుణ హామీ పథకాన్ని అమలు చేయడం ద్వారా 13 లక్షల మంది వీధి వ్యాపారులను అధికార వ్యవస్థ, డిజిటల్ ఆర్థికవ్యవస్థ పరిధిలోకి తీసుకు వచ్చామని వివరించారు. ఎంఎస్ఎంఇ నిర్వచనంలో చేసిన మార్పులు ఈ రంగం మరింత పటిష్టం కావడానికి ఉపకరించాయి. అవకాశాలను మెరుగు పరచి మరింత సహకారాన్ని అందించడానికి వీలుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత ఎక్కువగా వినియోగించడం జరుగుతోంది. దీనికి ఉదాహరణగా ప్రభుత్వ ఈ-మార్కెట్ ప్లేస్ ను చెప్పుకోవచ్చును. ప్రభుత్వ సేకరణ ప్రక్రియలో 450,000 ఎంఎస్ఎంఇ పాల్గొన్నాయి.

### డిజిటల్ అవసరాలపై ఐబిఎం కి చెందిన అరవింద్ కృష్ణ ప్రశ్నలు అడిగారు

అరవింద్ కృష్ణ ప్రశ్నకు సమాధానం ఇచ్చిన ప్రధాన మంత్రి భారతదేశంలో డిజిటల్ విధాన

**ప్రపంచ ఆర్థిక వ్యవస్థను 'స్వయం సమృద్ధ భారత్' కోలుకునేలా చేస్తుంది. సాధికారతలతో సమ్మిళిత అభివృద్ధి సమూల మార్పు తీసుకుని రావాలని ప్రభుత్వం భావిస్తోంది**

వినియోగాన్ని వివరించారు. భారతదేశ డిజిటల్ రూపురేఖలు మారిపోయాయని ప్రధాన మంత్రి అన్నారు. వినియోగదారుని గోప్యతకు భంగం కలిగించకుండా పరిధిని విస్తరించి మరింత ఎక్కువ మందికి దీనిని అందుబాటులోకి తీసుకువచ్చి వారికి సాధికారతను కల్పించడం జరుగుతుంది. కరోనా సమయంలో అనేక దేశాలు లాక్ డౌన్ లో వున్న సమయంలో కృష్ణతో సమావేశం అయిన అంశాన్ని ప్రధాన మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో కూడా డిజిటల్ ఆర్థిక విధానం దేశ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. ■

# టీకాతో మైత్రి

## 'మేడ్ ఇన్ ఇండియా' కరోనా టీకాలను ఇక ప్రపంచ దేశాలు పొందుతాయి

**కరోనా వైరస్ విలయతాండవం చేస్తున్న సమయంలో దేశ ప్రజలను రక్షించడానికి ఒకవైపు చర్యలు తీసుకుంటున్న భారతదేశం మరోవైపు పొరుగు దేశాలకు అండగా నిలుస్తోంది. ప్రపంచంలో అతి పెద్ద కరోనా టీకాల కార్యక్రమాన్ని అమలు చేస్తున్న భారతదేశం ' మేడ్ ఇన్ ఇండియా' టీకా ను పొరుగుదేశాలకు సరఫరా చేస్తున్నది.**



సర్వే సంతు నిరామయా (అందరూ వ్యాధుల నుంచి కోలుకోవాలి) అని సంస్కృతంలో ఒక నానుడి ఉంది. దీనిని స్ఫూర్తిగా తీసుకున్న భారతదేశం కొవిడ్-19 నుంచి ఎలా బైటపడాలన్న అంశంపై ప్రపంచ దేశాలకు మార్గం చూపించింది. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకుని విజయం సాధించిన భారతదేశం ఇంతటితో ఆగకుండా ఒకటి కాదు ఏకంగా రెండు టీకాలను రూపొందించింది. ప్రపంచంలో అతి పెద్ద టీకా కార్యక్రమానికి భారతదేశం శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం భారతదేశం ప్రపంచదేశాలకు తన టీకాతో స్నేహ బంధంతో వెలుగులను ప్రసాదిస్తోంది.

### తొలుత పొరుగు దేశాలకు ప్రాధాన్యత

పొరుగుదేశాలు, భాగస్వామ్య దేశాల నుంచి అందిన విజ్ఞప్తుల మేరకు భారతదేశం జనవరి 20వ తేదీ నుంచి దేశంలో తయారైన టీకాల సరఫరా ప్రారంభించింది. భూటాన్, బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్, సీషెల్స్ లాంటి దేశాలకు భారత టీకా చేరింది. దేశంలో అవసరాలకు సరిపడా నిల్వలు ఉంచిన తరువాత ఇతర దేశాలకు టీకాను సరఫరా చేయడం జరుగుతున్నది.

> “ భారతదేశం సాధించిన విజయాన్ని మరో దేశంతో సరిపోల్చడం మంచిది కాదు. ప్రపంచ జనాభాలో 18 శాతం మంది ఉన్న భారతదేశంలో కరోనా బారిన పడకుండా చూడడానికి నివారణ చర్యలను అమలు చేశాము. కరోనా బయటపడిన తొలినాళ్లలో మేము కరోనా మాస్కులను, పిపిఇ కిట్లను, పరీక్షల కిట్లను దిగుమతి చేసుకోవలసి వచ్చింది. ఈ రోజు మేము మా దేశ ప్రజల అవసరాలను తీర్చడమే కాకుండా వీటిని విదేశాలకు ఎగుమతి చేస్తున్నాము. ప్రపంచంలో అతి పెద్ద టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాము... ఇంతేకాదు ఇతర దేశాలకు కొవిడ్-19 టీకాలను పంపుతూ అక్కడ టీకాలు ఇవ్వడానికి సౌకర్యాలను కల్పించే అంశంలో సహకరిస్తున్నాము.
>
> **- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

# ప్రపంచానికి స్వాంతన కలిగిస్తున్న భారత్




భారతదేశం ఇంతకుముందు హైడ్రాక్సీక్లోరోక్విన్, రెమ్‌డెసివిర్, పారాసెటమాల్ మాత్రలతో సహా పెద్ద సంఖ్యలో డయాగ్నొస్టిక్ కిట్లు, వెంటిలేటర్లు, మాస్కులు, చేతి తొడుగులు, ఇతర వైద్య సామాగ్రిని కొవిడ్-19 మహమ్మారి సమయంలో అనేక దేశాలకు సరఫరా చేసింది. బ్రెజిల్ అధ్యక్షుడు జైర్ బోల్సోనారో 'సంజీవని పర్వతాన్ని' మోస్తున్న హనుమంతుని చిత్రాన్ని ట్వీట్ చేస్తూ భారత్, ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన తన ట్వీట్‌లో 'ధన్యవాద్' (హిందీలో థాంక్ యూ) అంటూ భారతదేశానికి కృతజ్ఞతలు తెలిపారు.

కొవిడ్-19 నివారణకు టీకా కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించినందుకు పొరుగు దేశాల నాయకులు ప్రధాన మంత్రిని, ప్రభుత్వాన్ని అభినందించారు. పొరుగు దేశాల పట్ల స్నేహపూర్వక మైత్రిని కొనసాగిస్తున్న భారతదేశానికి శ్రీలంక అధ్యక్షుడు గోటబయ రాజపక్స అభినందనలు తెలిపారు. టీకా అభివృద్ధితో కరోనా వైరస్ మహమ్మారిని అంతం చేసే కార్యక్రమం ప్రారంభం అయిందని శ్రీలంక ప్రధాని మహీంద రాజపక్సే, మాల్దీవుల అధ్యక్షుడు ఇబ్రహీం మొహమ్మద్ సోలిహ్, భూటాన్ ప్రధాన మంత్రి లోటే శెరింగ్ అన్నారు.

నివేదికల ప్రకారం జనవరి 31 వరకు భారతదేశం వివిధ దేశాలకు 64 లక్షల మోతాదుల కరోనా వైరస్ టీకాలను బహుమతిగా అందజేసింది. ■

## కొవిడ్-19 టీకా గురించి భరోసా కల్పిస్తున్న డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది



కరోనా వైరస్ నివారణకు సాగుతున్న పోరాటంలో భారతదేశం ఇప్పుడు నిర్ణయాత్మక దశకు చేరుకుంది. భారతదేశంలో స్థానికంగా తయారవుతున్న టీకాకు అనేక దేశాల నుంచి డిమాండ్ కనిపిస్తోంది. ఇది టీకాపై విశ్వసనీయతను మరింత పెంచింది. టీకాను తీసుకున్న ఫ్రంట్ లైన్ సిబ్బంది, డాక్టర్లు కూడా టీకా సురక్షితంగా ఉందని చెబుతున్నారు. ఛత్తీస్‌గఢ్ రాయ్‌పూర్ మెడికల్ కళాశాలలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్న తుల్సా తాండి కరోనా వైరస్ టీకా మొదటి మోతాదును పొందిన తరువాత తాను ఆరోగ్యంగా ఉల్లాసంగా వున్నానని చెప్పారు.

టీకా మొదటి మోతాదును తీసుకున్నతరువాత తాను పూర్తి ఆరోగ్యంతో వున్నానని అజామ్ ఘర్ జిల్లా ఆసుపత్రిలో పారిశుధ్య విధులను నిర్వహిస్తున్న కేశ దేవి తెలిపారు. 'ప్రతి ఒక్కరూ టీకాను తీసుకోవాలి' అని ఆమె అన్నారు.

టీకాపై ఫ్రంట్‌లైన్ సిబ్బంది మాత్రమే కాదు వైద్యులు కూడా ఇలాంటి నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ లో అదనపు సూపరింటెండెంట్ గా పనిచేస్తున్నడాక్టర్ రజనీష్ పటేల్ టీకా పై విశ్వాసాన్నివ్యక్తం చేస్తూ "నేను మొదటి మోతాదు తీసుకున్నాను. కరోనా వైరస్ పై మన టీకా సురక్షితంగా ప్రభావవంతంగా పని చేస్తుంది'' అని అన్నారు.

## 18 రోజుల్లో 40 లక్షల కొవిడ్-19 టీకాలను అత్యంత వేగంగా ఇచ్చిన దేశంగా భారతదేశం గుర్తింపు పొందింది

ఇప్పటివరకు 64 లక్షల మోతాదుల కరోనా టీకాలు 17 దేశాలకు పంపారు.

మరో 60 దేశాలు తమకు టీకా పంపాలని భారతదేశాన్ని కోరాయి

★ జనవరి 31వ తేదీ వరకు

### భారతదేశంలో టీకాల కార్యక్రమం



18 రోజుల్లో

**41,38,918** మందికి

టీకాలు వేశారు.


| మొత్తం రోగులు | క్రియాశీల కేసులు | కోలుకున్నవారి శాతం |
|---|---|---|
| 1,07,77,284 | 1,60,057 | 97.08% |

| ఇన్ఫెక్షన్ రేట్ | మరణాల శాతం |
|---|---|
| 1.49% | 1.43% |

2021 ఫిబ్రవరి 2 వరకు అందుబాటులో వున్న సమాచారం (ఆరోగ్య శాఖ వివరాల ఆధారంగా)

# పర్యాటక కేంద్రంగా కేవడియా

## సర్దార్ పటేల్ ఐక్యత విగ్రహం ఉన్న ప్రాంతానికి 8 కొత్త రైళ్లు






**సమయాన్ని ఆదా చేస్తూ వివిధ ప్రాంతాలను సందర్శించడానికి రైళ్లు అనువుగా ఉంటాయి. గుజరాత్ లోని కేవడియాను దేశంలోని వివిధ ప్రాంతాలకు అనుసంధానం చేస్తూ ప్రధాన మంత్రి ఎనిమిది రైళ్లను ప్రారంభించారు. దీనితో సర్దార్ పటేల్ ఐక్యత విగ్రహం వున్న కేవడియాను చేరడానికి దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి రవాణా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. కేవడియా ఇకపై మారుమూల ప్రాంతంలో ఉన్న చిన్న ప్రదేశం కాదు. ఇది ప్రపంచంలో ప్రముఖ పర్యాటక కేంద్రాలలో ఒకటిగా మారింది.**


సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ భారీ విగ్రహం ఇప్పుడు దేశంలోని వివిధ ప్రాంతాలకు అనుసంధానం అయ్యింది. పటేల్ ఐక్యతా విగ్రహాన్ని చేరుకోవడానికి వీలు కల్పించే ఎనిమిది రైళ్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2021 జనవరి 17వ తేదీన ప్రారంభించారు. గుజరాత్ లో ఉన్న కేవడియా నుంచి ఈ రైళ్లు ఢిల్లీ, వారణాసి, రేవా, ముంబై, చెన్నై, ప్రతాప్ నగర్ మరియు అహ్మదాబాద్లకు ప్రయాణం సాగిస్తాయి. ఇది కేవడియా చరిత్రలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టడమే కాకుండా ఈ ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడుతుంది. దేశ ఐక్యత కోసం కృషి చేసిన పటేల్ కు ఇది అతి పెద్ద నివాళి.

కేవడియా అభివృద్ధిలో నూతన శకం

ఐక్యత విగ్రహాన్ని జాతికి అంకితం చేసిన తరువాత ఈ విగ్రహాన్ని సందర్శించడానికి 50 లక్షల మంది పర్యాటకులు వచ్చారు. కరోనా లాక్ డౌన్ వల్ల మూతపడిన ఈ ప్రాంతాన్ని తిరిగి తెరవడంతో సందర్శకుల సంఖ్య పెరుగుతూ వస్తోంది.

దీనికి లభిస్తున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ ప్రాంతానికి దేశం వివిధ ప్రాంతాల నుంచి రైళ్లను ప్రారంభించింది. ఇది

## భారత రైల్వేల చరిత్రలో తొలిసారిగా ఒకే గమ్యస్థానానికి దేశం వివిధ ప్రాంతాల నుంచి నడవడం ఇదే తొలిసారి




| | |
|---|---|
| కేవడియా నుంచి వారణాసి | మహామాన ఎక్స్ ప్రెస్ (వారానికి ఒకసారి) |
| దాదర్ నుంచి కేవడియా | దాదర్- కేవడియా ఎక్స్ ప్రెస్ (ప్రతిరోజు) |
| అహ్మదాబాద్ నుంచి కేవడియా | జనశతాబ్ది ఎక్స్ ప్రెస్ (వారానికి రెండు సార్లు) |
| కేవడియా నుంచి హెచ్ నిజాముద్దీన్ | నిజాముద్దీన్-కేవడియా సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్ (వారానికి రెండు సార్లు) |
| కేవడియా నుంచి రేవా | కేవడియా-రేవా ఎక్స్ ప్రెస్ (వారానికి ఒకసారి ) |
| చెన్నై నుంచి కేవడియా | చెన్నై-కేవడియా ఎక్స్ ప్రెస్ (వారానికి ఒకసారి) |
| ప్రతాప్ నగర్ నుంచి కేవడియా | మెము రైలు (ప్రతిరోజు) |
| కేవడియా నుంచి ప్రతాప్ నగర్ | మెము రైలు (ప్రతిరోజు) |

## ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చిన రైలు సౌకర్యం

- ఐక్యతా విగ్రహానికి 5 కిలో మీటర్ల దూరంలో రైల్వేలు కొత్త కేవడియా రైల్వే స్టేషన్ ను నిర్మిస్తున్నాయి
- దాబోయి, చందోద్ మరియు కేవడియా కొత్త స్టేషన్ భవనాల నమూనాలను ఆకర్షణీయంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలతో సిద్ధం చేశారు. రూపకల్పన చేశారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ 80 కిలో మీటర్ల మార్గాన్ని పూర్తిగా విద్యుదీకరణ చేశారు.
- ప్రతాప్ నగర్-దబోయ్ మధ్య సెక్షనల్ వేగాన్ని 75 కిలో మీటర్ల నుండి 110 కిలో మీటర్ల వరకు పెంచారు మరియు దభోయ్ - కేవడియా విభాగం గంటకు 110 కి.మీ.వేగం తట్టుకుంటుంది ప్రతాప్ నగర్ - కేవడియాల మధ్య వేగం గంటకు 130 కి.మీ కు పెంచబడుతుంది

### ప్రధాన మంత్రి ప్రసంగంలో ప్రధాన అంశాలు

- పర్యాటకం పెరుగుతున్న కారణంగా గిరిజన యువతకి ఉపాధి మరియు ఆధునిక సౌకర్యాలు సులభంగా అందుబాటులోకి వస్తాయి.
- తయారీ మరియు రైల్వే టెక్నాలజీలో స్వయం సమృద్ధి సాధించడానికి ప్రాధాన్యత లభించడంతో రైల్వేలు వేగంగా ఆధునీకరణ దిశలో సాగుతున్నాయి
- రైల్వేల ప్రస్తుత, భవిష్యత్తు అవసరాల కోసం 20 రాష్ట్రాలకు చెందిన వందలాది మంది యువత శిక్షణ పొందుతున్నారు.
- ఈ సంఘటన భారతదేశ దూరదృష్టికి, వల్లభాయ్ పటేల్ ఆశయాలకు అద్దం పడుతుంది
- కేవడియాలో గిరిజన ఆర్ట్ గ్యాలరీ, వీక్షణ గ్యాలరీ కూడా అభివృద్ధి చేయబడ్డాయి. వీక్షణ గ్యాలరీ నుంచి పర్యాటకులు స్వేచ్ఛా విగ్రహాన్ని చూడగలుగుతారు.
- స్టాట్యూ ఆఫ్ లిబర్టీ ని సందర్శిస్తున్న వారి సంఖ్యా కంటే స్వేచ్ఛా విగ్రహాన్ని చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య ఎక్కువగా వుంది.

**గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికెట్ పొందిన తొలి భారత రైల్వే స్టేషన్ కేవడియా**

- గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికెట్ పొందిన తొలి భారత రైల్వే స్టేషన్ గా కేవడియా గుర్తింపు పొందింది.
- స్టేషన్ మొదటి రెండు అంతస్తుల్లో ఎయిర్ కండిషన్ విశ్రాంతి గదులు ప్రముఖుల కోసం వివిఐపి లాంజ్ లు ఉన్నాయి.

ప్రధానమంత్రి పూర్తి ప్రసంగాన్ని వినడానికి QR కోడ్ ని స్కాన్ చేయండి

ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుంది. రవాణా సౌకర్యాలు మరింత మెరుగు పడితే ఇక్కడకి ప్రతిరోజూ లక్ష మంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఆర్థిక వ్యవస్థను వాతావరణాన్ని ప్రణాళికాబద్ధంగా ఏవిధంగా అభివృద్ధి చేయవచ్చునన్న అంశానికి ఇది ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుంది.■

# 'ఆత్మనిర్భర్ భారత్, సోనార్ బంగ్లా సాధన కోసం మహోన్నత స్ఫూర్తినందించిన నేతాజీ'



**కోల్ కతా లోని నేతాజీ భవన్ (సుభాష్ చంద్రబోస్ నివాస గృహం)సందర్శించి ఘన నివాళి అర్పించిన ప్రధాని మోదీ.**

*నేతాజీకి నివాళులు అర్పిస్తూ.. అతని నిస్వార్థ సేవ, తిరుగులేని స్ఫూర్తికి గుర్తుగా నేతాజీ జన్మదినం అయిన జనవరి 23వ తేదీని 'పరాక్రమ్ దివస్' గా జరుపుకోవాలని బోస్ 125వ జయంతి సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, ఇప్పుడు LAC నుంచి LOC వరకు బోస్ కాంక్షించిన పటిష్టమైన భారతదేశాన్ని ప్రపంచమంతా చూస్తోందని అన్నారు.*

మహోన్నత స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని పురస్కరించుకుని నేతాజీ చూపించిన అపరిమితమైన ధైర్యాన్ని, శౌర్యాన్ని గౌరవిస్తూ ఆయన పుట్టిన రోజైన జనవరి 23ను భారతదేశవ్యాప్తంగా 'పరాక్రమ దివస్' గా జరుపుకున్నాం. దేశ పౌరులను, ముఖ్యంగా యువతకు ప్రోత్సహించడమే ముఖ్య ఉద్దేశం. దీంతో వారు దేశభక్తినీ, సహనాన్నీ అలవర్చుకుంటారు. నేతాజీ 125వ జయంతిని ప్రభుత్వం జాతీయంగా, అంతర్జాతీయ స్థాయిలోనూ కూడా నిర్వహించింది. జనవరి 23, 2021 తేదీన కోల్ కతాలోని విక్టోరియా మెమోరియల్‌లో ఏడాది పొడవునా జరిగే వేడుకల ప్రారంభ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు. నేతాజీపై శాశ్వత ప్రదర్శన, మరియు ప్రొజెక్షన్ మ్యాపింగ్ షో కూడా ప్రారంభించారు. ఇంటరాక్టివ్ ఎగ్జిబిషన్ నేతాజీ జీవితానికి సంబంధించిన 125 ముఖ్యమైన సంఘటనలను ప్రతిఫలించింది. 'ఆత్మనిర్భర్ భారత్' కలతోపాటు సోనార్ బంగ్లాకి నేతాజీ అతిపెద్ద ప్రేరణ అని తన పర్యటన సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. ▪

- జనవరి 23, నేతాజీ జయంతిని 'పరాక్రమ దివస్' గా ప్రకటిస్తూ ఒక గెజిట్ నోటిఫికేషన్ ప్రచురించారు.
- రైల్వే మంత్రిత్వశాఖ అధికారులు హౌరా- కల్కా మెయిల్ పేరును, నేతాజీ ఎక్స్ ప్రెస్ గా మార్చారు.
- ఈ సందర్భంగా ప్రధాని స్మారక నాణెం, ఇంకా తపాలా బిళ్ళను విడుదల చేశారు.
- భారతీయ నేలపై నేతాజీ స్వయంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి 75 సంవత్సరాలైన సందర్భంగా 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 2018లో ఒక పబ్లిక్ ఈవెంట్ నిర్వహించారు. అలాగే రాస్ ఐలాండ్ (ద్వీపాన్ని) నేతాజీ సుభాష్ చంద్రబోస్ ద్వీప్ గా, నీల్ ఐలాండ్ ను షహీద్ ద్వీప్‌గా, హావ్‌లాక్ ఐలాండ్ ను స్వరాజ్ దీప్‌గా పేర్లు మార్చారు.

> ''ప్రతీ సంవత్సరం నేతాజీ పుట్టినరోజు అయిన జనవరి 23ను 'పరాక్రమ దివస్'గా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లవుతున్న సందర్భంలో, 'ఆత్మనిర్భర్ భారత్' సంకల్పంతో దేశం ముందుకు సాగుతున్న తరుణంలో నేతాజీ జీవితం, ఆయన చేసిన ప్రతీ పనీ, ప్రతీ నిర్ణయం మనందరికీ గొప్ప స్ఫూర్తిదాయకం.''
>
> **- ప్రధాని నరేంద్ర మోదీ**

ప్రధాన మంత్రి ప్రసంగం కోసం ఈ క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయండి




# సరికొత్త రూపులో పిఎంకెవివై

**నూతన నైపుణ్యాలను అందించడానికిగాను 'కౌశల్ వికాస్ యోజన 3.0' రూపకల్పన. సరికొత్త రూపాన్ని సంతరించుకున్న పిఎంకెవివై ద్వారా అంతర్జాతీయ నైపుణ్య రాజధానిగా భారతదేశ అవతరణ.**


కరోనా మహమ్మారి వైరస్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాల్లో పెనుమార్పులు సంభవించాయి. అంతేకాదు, దీని కారణంగా నైపుణ్యాల అవసరం కూడా బాగా పెరిగింది. ఈ నేపథ్యంలో స్థానిక ఆర్థిక పరిస్థితులను బలోపేతం చేస్తూ ప్రపంచ అవసరాలను తీర్చడానికి వీలుగా 'ప్రధాన మంత్రి కౌశల వికాస్ యోజన 3.0' (పిఎంకెవివై 3.0)ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. అటు ప్రపంచ స్థాయిలోను, ఇటు స్థానికంగానూ ఎప్పటికప్పుడు ఏర్పడే డిమాండ్లకు అనుగుణంగా దీన్ని రూపొందించారు. కొవిడ్ అనంతర పరిస్థితుల్లో 8 లక్షల మంది యువత నైపుణ్యాలను పెంచేలా శిక్షణ ఇవ్వడానికిగాను రూ. 949 కోట్లను కేటాయించారు.

సంవత్సరాల తరబడి జమ్ము, కశ్మీర్ అనేక సమస్యలను ఎదుర్కొంది. అయినప్పటికీ అక్కడ నివసిస్తున్న అహమ్మద్ నజర్ ఇప్పుడు ఒక నైపుణ్యంగల హెయిల్ స్టయిలిస్ట్ గా ఎదిగారు. ఆయన ఇప్పుడు ఆర్థికంగా తన కాళ్ల మీద తాను నిలబడ్డారు. అంతే కాదు స్వావలంబన సాధించారు. దీనికి కారణం 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పిఎంకెవివై)'. ప్రీతం, ఆయన స్నేహితుడు ఇద్దరిదీ కూడా ఇలాంటి గాథే. రాత్రి పగలు పని చేసినా చాలా ఇబ్బందిపడేవారు. అయితే, పిఎంకెవివై ద్వారా పరిశ్రమలకు సంబంధించిన వెల్డింగ్ పనుల్లో శిక్షణ పొందిన తర్వాత వీరు ఇప్పుడు రెండు పెద్ద సంస్థల్లో పని చేస్తున్నారు. నైపుణ్య శిక్షణ లేకపోవడంవల్ల తాను గతంలో కేవలం రూ. 8 వేలు మాత్రమే సంపాదిస్తుండేవాడినని ప్రీతమ్ అంటున్నాడు. అయితే 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' కింద శిక్షణ పొందిన తర్వాత ఒక పెద్ద కంపెనీలో మంచి జీతానికి ఉద్యోగం లభించిందని అతను అంటున్నాడు. ఇండస్ట్రియల్ వెల్డింగ్ అనేది పలు రంగాల్లో అవసరమైన పని కాబట్టి తనకు పలు రకాల అవకాశాలు లభిస్తున్నాయని అతను స్పష్టం చేస్తున్నాడు.

నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా ప్రజల జీవితాలు మెరుగవుతున్నాయనడానికి ఇలాంటి పలు ఉదాహరణలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. అయితే కరోనా మహమ్మారి వైరస్ కారణంగా దేశవ్యాప్తంగా నూతన నైపుణ్యాల అవసరం పెరిగింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఎదురయ్యే అవకాశాల గురించి దార్శనికతతో ఆలోచించి పిఎంకెవివై 3.0ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. దీనిద్వారా దేశంలోని యువతకు 300 నైపుణ్య కోర్సులను అందిస్తుంది. నూతన ప్రపంచానికి తగ్గట్టు, డిమాండ్ ప్రకారం నైపణ్యాల అభివృద్ధికి, డిజిటల్ సాంకేతికతకు, ఇండస్ట్రీ 4.0 నైపుణ్యాలకు ఇది ప్రాధాన్యతను ఇస్తోంది. ■

**నూతన భారతదేశ ఆకాంక్షల పిఎంకెవివై 3.0**

- దేశవ్యాప్తంగా దాదాపు 600 జిల్లాల్లో పిఎంకెవివై 3.0ను ప్రారంభించారు.
- 37 రంగాల్లో మూడు వందల కోర్సులను అందించేలా దీన్ని ప్రారంభించారు. దీన్ని 28 రాష్ట్రాల్లోను, 8 కేంద్రపాలిత ప్రాంతాల్లోను మొదలుపెట్టారు. 'ఆత్మనిర్భర్ భారత్' సాధనలో ఇది మరో ముందడుగు.
- 15 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సుగల నిరుద్యోగులను, మధ్యలో చదువులు ఆపేసినవారికి అండగా నిలిచి వారిలో నైపుణ్యాలను పెంపొందించే విధంగా, ఈ పథకాన్ని తీర్చిదిద్దారు.
- దేశవ్యాప్తంగా గల 729 ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రాల్లోను (పిఎంకెకెలు), శిక్షణా కేంద్రాల్లోను, స్కిల్ ఇండియా కింద 200కు పైగా ఐటిఐలలోను పిఎంకెవివై 3.0 శిక్షణను అందిస్తారు.
- శిక్షణ ఇవ్వడమే కాకుండా అభ్యర్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించేలా చూస్తారు.
- అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇవ్వడానికిగాను జిల్లా నైపుణ్య కమిటీలను బలోపేతం చేయడంపై దృష్టి పెడతారు.



శ్యామ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ (ఎస్.పి.ఎం.ఆర్.ఎం)

# రూర్బన్ మిషన్ : గ్రామీణ భారతం కోసం పట్టణ ప్రణాళిక



ప్రధాన మంత్రి తాను ఇచ్చే పలు ఉపన్యాసాల్లో సులభతర జీవనం గురించి మాట్లాడారు. అయితే ప్రాథమిక సౌకర్యాల కల్పన అనేది పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమైనది కాదు. ఇది దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో నివసించే 68 శాతం జనాభాకు సంబంధించింది కూడా. పట్టణ ప్రాంతాల్లో కల్పించే ప్రతి సౌకర్యం గ్రామీణ ప్రజలు కూడా పొందాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం 2016లో ప్రారంభించిన పథకం శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ పథకం.

మంచి విద్య, సరైన ఆసుపత్రులు, పరిశుభ్రమైన తాగునీరు, ఇంకా ఇంటర్ నెట్ లాంటి మెరుగైన సౌకర్యాలు, ఉపాధి అవకాశాలు కావాలని దేశంలోని గ్రామీణ ప్రాంతాలు కూడా కోరుకుంటున్నాయి. ఈ సౌకర్యాలు లేకపోవడంవల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలను నగరాలు, పట్టణాలు ఆకర్షిస్తున్నాయి. నగరాలకు వలస వచ్చినప్పుడు ఇక్కడ వున్న వసతులు తమ ఊళ్ళలో ఎందుకు లేవు? అనే ప్రశ్న వారిలో కలుగుతుంటుంది. ఈ నేపథ్యంలో సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడానికిగాను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన పథకమే శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ

# రూర్బన్ ప్రతిపాదన ఎలా చేశారంటే...

పట్టణాల్లో వుండే సౌకర్యాలను గ్రామీణ ప్రాంతాల్లో కూడా కల్పించాలనే ఉద్దేశ్యంతో మాజీ రాష్ట్రపతి శ్రీ ఎపిజె అబ్దుల్ కలాం చేతుల మీదుగా అర్బన్ ఎమినిటీస్ ఇన్ రూరల్ ఏరియాస్ (పియుఆర్ఎ) కార్యక్రమం (పురా) మొదలైంది. కనెక్టివిటీకి సంబంధించి ఆయన నాలుగు అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఫిజికల్ కనెక్టివిటీ, ఎలక్ట్రానిక్ కనెక్టివిటీ, నాలెడ్జ్ కనెక్టివిటీ, ఎకనామిక్ కనెక్టివిటీ అనేవి ఈ నాలుగు అంశాలు. పురాకోసం చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు విఫలమైంది. తదనంతర పరిస్థితుల్లో రూర్బన్ రూపొందింది.

- ఐదేళ్లలో 300 వరకూ రూర్బన్ క్లస్టర్లు ఏర్పాటయ్యాయి. రాబోయే మూడేళ్లలో మరో వేయి క్లస్టర్ల ఏర్పాటుకోసం ప్రభుత్వం కృషి చేస్తోంది.
- నగరాలలో వుండే సౌకర్యాల్లాంటివే గ్రామాల్లో కల్పించాలనేది రూర్బన్ వెనక వున్న ఆలోచన. గ్రామీణ జీవితానికి, పరిసరాలకు ఎలాంటి భంగం కలగకుండానే ఈ సౌకర్యాలను కల్పిస్తారు.
- ఐదేళ్లలో 300 రూర్బన్ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 296 క్లస్టర్ల అభివృద్ధి కోసం 2020 ఫిబ్రవరి నెలలో కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- రూర్బన్ ప్రాంతాలకు ఇచ్చిన నిర్వచనం ఇలా వుంది. ఒక రూర్బన్ క్లస్టర్ లో 30 నుంచి 40 లక్షల జనాభాతో కూడిన 15 నుంచి 20 గ్రామాలుంటాయి. ఈ క్లస్టర్లనేవి భౌగోళికంగా పక్కపక్కనే వుండే గ్రామ పంచాయతీల సమూహంగా ఏర్పడతాయి. ఒక్కో పంచాయతీలో 25 వేల నుంచి 50 వేల వరకు జనాభా వుంటుంది. అదే గిరిజన పల్లెల్ని తీసుకుంటే అక్కడ ఒక్కో పంచాయతీలో ఐదు వేల నుంచి పదిహేను వేల వరకూ జనాభా వుంటుంది.
- గ్రామీణాభివృద్ధి శాఖ ఈ క్లస్టర్లను ఏర్పాటు చేస్తుంది. ఇందుకోసం జిల్లా, ఉపజిల్లా, గ్రామీణ స్థాయిల్లో జనాభా, ఆర్థిక శక్తి, సామర్థ్యాలు, పర్యాటక ప్రాంతాలు మొదలైన అంశాలను పరిగణనలోకి తీసుకొని పలు అంశాలను విశ్లేషించిన తర్వాత వీటిని నిర్ణయిస్తారు.
- క్లస్టర్ల అభివృద్ధికోసం ఆర్థిక కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక పారిశ్రామికాభివృద్ధి పనులను చేపడతారు. ప్రాథమిక సౌకర్యాలను కల్పిస్తారు.



"ఈ పథకం ద్వారా దేశంలోని మారుమూల ప్రాంతాల ప్రజలు లబ్ధి పొందుతారు. నగరాలలోని సౌకర్యాలపై భారం త్వరలోనే తగ్గుతుంది. గ్రామాలను వదిలేసి రావాలనుకునేవారికి ఇష్టమైన సౌకర్యాలు అక్కడే లభిస్తాయి. నూతన నగరాలను నిర్మించడం జరుగుతుంది. ఈ నూతన నగరాలు క్రమపద్ధతిలో వుంటాయి. ఆర్థిక కార్యక్రమాలతో ఒకదానితో మరొకటి సంబంధం కలిగి వుంటాయి. ఈ సంకల్పంతో మేం ఈ రూర్బన్ కార్యక్రమాన్ని మొదలుపెడుతున్నాం. ఈ కార్యక్రమం సమగ్రంగా అమలవ్వడం మొదలైతే దేశంలో కోట్లాది మంది ప్రజలు లబ్ధి పొందుతారు.

- ప్రధాని నరేంద్ర మోదీ

రూర్బన్ మిషన్ పథకం. దీన్ని ఆయన 2016 ఫిబ్రవరి 21న ఛత్తీస్ ఘడ్ లో ప్రారంభించారు. ఆ రోజున ఆయన మాట్లాడుతూ, ''స్మార్ట్ సిటీ వున్నప్పుడు స్మార్ట్ విలేజ్ ఎందుకు వుండకూడదు?'' అంటూ ప్రజలు అడుగుతున్నారని అన్నారు.

ఈ పథకానికి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ పేరు పెట్టారు. రూర్బన్ అనే పదాన్ని రూరల్, అర్బన్ అనే రెండు పదాల నుంచి తయారు చేశారు. 'రూరల్ (గ్రామీణ) నుంచి రూర్, అర్బన్ (పట్టణ) నుంచి బన్' అనే వాటిని ఆ పదాల నుంచి విడదీసి కలపడం ద్వారా 'రూర్బన్' పదం ఏర్పడింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక, సామాజిక, భౌతిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం.

దేశం అసలైన అభివృద్ధిని సాధించాలంటే గ్రామాలు అభివృద్ధి కావడం కూడా చాలా ముఖ్యం. ఆర్థికంగా ప్రగతి సాధించాలంటే , ప్రజలకు ఉద్యోగ ఉపాధి కల్పన జరగాలంటే అభివృద్ధిని గ్రామీణ ప్రాంతాలకు తీసుకుపోవాలి. గ్రామీణ ప్రాంతాలను వృద్ధి కేంద్రాలుగా మార్చడానికే రూర్బన్ మిషన్ ప్రారంభించామని ప్రధాని మోదీ అంటున్నారు. ఆర్థిక ప్రగతిలో అవి కీలకంగా మారడానికిగాను ఈ మిషన్ దోహదం చేస్తుందని ప్రధాని అన్నారు. చిన్న సైజు మార్కెట్లు వస్తాయని 5-10 గ్రామాల కోసం వాటి ద్వారా వ్యాపారం జరుగుతుందని, ఆ గ్రామాలు కలిపి నెమ్మదిగా రూర్బన్ గా అవతరిస్తాయని ప్రధాని తన ప్రసంగంలో స్పష్టం చేశారు. ■



# ప్రపంచానికి తెలియని హీరోలు:

# గుర్తింపు ఎరుగని భారతీయులకు పద్మా అవార్డులు

నవభారత పద్మశ్రీ అవార్డు గ్రహీతలు నవయుగ వీరులు. వారు తమ జీవితాలను ఉన్నతమైన లక్ష్యాల కోసం అంకితం చేసినప్పటికీ వారిలో ఎక్కువ మంది ఎలాంటి గుర్తింపు లేకుండా అనామక జీవితాన్ని గడిపేవారే. కానీ, పద్మశ్రీ అవార్డు రూపంలో గుర్తింపు పొందిన తర్వాత, వారు ఇప్పుడు మొత్తం దేశానికి స్ఫూర్తిదాయకంగా మారారు.

ఒక హీరో ఎక్కడి నుంచైనా రావచ్చు. సాధారణ ప్రజల్లోనే కొందరు వారి అసాధారణ చర్యలతో ప్రత్యేకతను కనబరుస్తూ ఉంటారు. వారి జీవితాలను విలువైన ప్రయోజనాల కోసం అంకితం చేసినప్పటికీ వారికి సరైన గుర్తింపు లభించదు, ఇది బాధాకరం.

దీనిని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం అలాంటి హీరోలను గౌరవించి అవార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. ఇలాంటి వ్యక్తులకు ప్రభుత్వం 2014 నుంచి పద్మశ్రీ అవార్డులు ప్రదానం చేస్తోంది.


వాహనాలపై ఎర్రబుగ్గను నిషేధించడం ద్వారా విఐపి సంస్కృతికి ప్రభుత్వం స్వస్తి పలికి సామాన్యులకు ప్రాధాన్యతనిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ దేశానికి ప్రతి ఒక్కరి సహకారం ఎంతో ముఖ్యమని, చిన్న ప్రయత్నం కూడా దేశంలో పెను మార్పును తీసుకురాగలదని నొక్కి చెప్పారు. పద్మ అవార్డుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం పూర్తిగా మార్చివేసింది.

> పద్మా అవార్డు గ్రహీతలను తలుచుకొని గర్విస్తున్న క్షణాలివి. దేశానికి, మానవాళికి వారు చేస్తున్న సేవలను భారతదేశం గుర్తించింది. వివిధ రంగాలకు చెందిన ఈ అసామాన్యులు తోటివారి జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు తేవడానికి కృషి చేశారు. చేస్తున్నారు.
>
> **- ప్రధాని నరేంద్ర మోదీ**





పద్మ విభూషణ్
షింజో అబే



పద్మ విభూషణ్
ఎస్.పి. బాలసుబ్రమణ్యం



పద్మ భూషణ్
తరుణ్ గోగోయ్

పద్మ అవార్డు గ్రహీతల జాబితా కోసం https:// padmaawards.gov.in/ PDFS/2021AwardeesList.pdf వెబ్ సైట్ ను సందర్శించండి

# స్ఫూర్తిగా మారిన పోరాటం

**పద్మ అవార్డు గ్రహీతల్లో గుర్తింపు పొందనివారు ఎందరో. నిస్వార్థంగా సమాజానికి వారు చేసిన సేవకు వారికి అవార్డు ఇచ్చారు.**



## బీరుబాలా రభా (అస్సాం)

**మంత్రగత్తెలనే ముద్రవేసి వేటాడేవారి నుంచి రక్షణను కల్పించే చట్టం 2015 అమలువ్వడంలో కీలక పాత్ర.**

అస్సాంకి చెందిన బీరుబాలా రభా ఒక అసాధారణ మహిళ. మంత్రగత్తె అనే అనుమానంతో మహిళలను వేధించి వేటాడే దుర్మార్గ పరిస్థితులను ఆమె స్వయంగా ఎదుర్కోవడంతో ఆమె దీనికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించింది. మహిళలను మంత్రగత్తెలుగా ముద్రించి వారిపై ఆకృత్యాలు సాగించడం ఆమె గ్రామంలో సర్వసాధారణమైన విషయంగా ఉండేది. ఈ దుష్ట ఆచారానికి వ్యతిరేకంగా తన గళం వినిపించాలని బిరుబాలా నిర్ణయించుకుంది. ఆమె మహిళలతో కూడిన దళాన్ని ఏర్పాటు చేసి పోరాటం ప్రారంభించింది. ఈ దురాచారం బారి నుండి ఆమె ఇప్పటివరకు 42 మంది మహిళలను రక్షించడంతో ప్రభుత్వం ఆమె ప్రయత్నాన్ని గుర్తించవలసి వచ్చింది. ఆమె కృషి ఫలితంగా అస్సాం ప్రభుత్వం ఒక చట్టాన్ని తెచ్చింది. మంత్రగత్తెలంటూ ముద్ర వేసే దురాచార నివారణతోపాటు, అలాంటి దుష్టశక్తుల నుంచి రక్షణను కల్పించడానికి వీలుగా 2015లో (ప్రివెన్షన్ ఆఫ్ అండ్ ప్రొటెక్షన్ ఫ్రమ్ విచ్ హంటింగ్ ఏక్ట్, 2015ని) చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది.



## పప్పమ్మల్ (తమిళనాడు)

**105 సంవత్సరాల వృద్ధ మహిళ, సేంద్రియ రైతు**

60 ఏళ్ళ వయసు దాటితే చాలు సాధారణంగా ప్రజలు రిటైరవుతారు. కానీ, తమిళనాడుకు చెందిన పప్పమ్మల్ సేంద్రీయ వ్యవసాయం చేయాలంటూ ప్రజలకు స్ఫూర్తినింపుతున్నారు. ఆమె వయసు 105. ఆమె తనకున్న 2.5 ఎకరాల భూమిలో స్వయంగా సేంద్రీయ వ్యవసాయం చేస్తోంది. ఈమెను ప్రేరణగా తీసుకుని ఈ ప్రాంతంలో పలువురు రైతులు సేంద్రియ వ్యవసాయాన్ని ఆశ్రయించారు. పప్పమ్మల్ కూడా వ్యవసాయానికి సంబంధించిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆమె తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం సలహా మండలి సభ్యురాలిగా ఉన్నారు.

ప్రభుత్వం నవభారత నిర్మాణానికి ప్రతీ పౌరుడు చేసే కృషిని గుర్తించి గౌరవిస్తోంది. ఇప్పుడు ఒక వ్యక్తి చేసే పనికి గుర్తింపు లభిస్తోంది తప్ప వ్యక్తులకు కాదు. దేశంలోని సామాన్య ప్రజలను కూడా అత్యున్నత పౌరపురస్కారానికి ఎంపిక చేయడమనేది కేవలం ఈ ప్రభుత్వంలో మాత్రమే జరిగింది.

ప్రతీ సంవత్సరం పద్మ అవార్డులను ప్రదానం చేయడానికి ఒక నిర్దిష్ట పద్ధతి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' లో ప్రస్తావించారు. అయితే గత మూడేళ్ళుగా ఈ మొత్తం ప్రక్రియ మార్చడం జరిగింది. ఇప్పుడు మన దేశంలో ఏ పౌరుడైనా ఏ వ్యక్తినైనా నామినేట్ చేయవచ్చు. ఈ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లో పారదర్శకంగా ఉంది.



## డా. తిరువెంగడం వీరరాఘవన్ (తమిళనాడు) (మరణానంతరం)

### రెండు రూపాయలు ఫీజు మాత్రమే తీసుకునే డాక్టర్

ఉత్తర చెన్నైకి చెందిన డాక్టర్ తిరువెంగడం వీరరాఘవన్ కేవలం 2 రూపాయలు తీసుకుని రోగులకు చికిత్స చేయడంలో ప్రసిద్ధి చెందారు. రోగులను ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించడానికిగాను ఆయన 1973లో దీన్ని ప్రారంభించారు. తర్వాతికాలంలో ఆయన కన్సల్టేషన్ ఫీజు 5 రూపాయలకు పెంచారు. ఈ ప్రాంతంలోని ఇతర వైద్యులు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫీజు కింద కనీసం 100 రూపాయలు వసూలు చేయాలని కోరారు. కానీ ఆయన వీరి ప్రతిపాదనను తిరస్కరించి పూర్తి ఉచితంగా వైద్యం చేయాలని నిర్ణయించుకున్నారు.



## నారాయణ్ దేవ్ నాథ్ (పశ్చిమ బెంగాల్)

### ప్రపంచపు పొడవైన కామిక్ స్ట్రిప్ సృష్టికర్త

ప్రపంచంలోనే అతి పొడవైన కామిక్ స్ట్రిప్‌ను నడుపుతున్న రికార్డు ఏ వ్యక్తి పేరు మీద వుందని ఎవరైనా అడిగితే, సమాచార విజ్ఞానం బాగా ఉన్నవారికి కూడా తెలియదు. కాని ఈ అసాధారణమైన ఘనతను నారాయణ్ దేవ్ నాథ్ సాధించారు. హౌరాలో జన్మించిన 97 ఏళ్ళ దేవ్ నాథ్ 70 సంవత్సరాలుగా బంగ్లా కామిక్ స్ట్రిప్ తయారు చేస్తున్నాడు. ఈయన డి.లిట్ అవార్డు పొందిన ఏకైక కామిక్ ఆర్టిస్ట్. అతను సృష్టించిన బంటుల్ అనే హాస్య పాత్ర పేరు పశ్చిమ బెంగాల్ లో ప్రతీ ఇంట్లోనూ పరిచితమే.



## సుల్ట్రిమ్ చోన్జోర్ (లద్దాఖ్)

### స్వంత ఆస్తిని అమ్మి 38 కిలో మీటర్ల పొడవైన రహదారిని నిర్మించారు

సరైన రోడ్లు లేకపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలకు ఆయన ఆవేదన చెందారు. కార్గిల్ జిల్లాలోని జాన్ స్కర్ ప్రాంతానికి చెందిన 79 ఏళ్ళ సాల్టెన్ చోన్జోర్ 57 లక్షల రూపాయల వ్యయంతో కూడిన యంత్రాన్ని కొనుగోలు చేయడానికి తన ఆస్తిని విక్రయించారు. ఆ తర్వాత 38 కిలో మీటర్ల పొడవైన రహదారిని నిర్మించారు. అంతకుముందు స్థానికులు రోజుల తరబడి నడిచి ప్రయాణానికి భారీ మొత్తాన్ని ఖర్చు చేయాల్సి వచ్చేది. కానీ ఈ రహదారితో స్థానిక ప్రజల కష్టాలు చాలా వరకు తగ్గాయి.



## సుజిత్ చటోపాధ్యాయ్ (పశ్చిమ బెంగాల్)

### సంవత్సరం మొత్తానికి ట్యూషన్ ఫీజుగా 1 రూపాయి వసూలు చేస్తున్న టీచర్

పశ్చిమ బెంగాల్ లోని బర్ధమన్ జిల్లాకు చెందిన సుజిత్ చటోపాధ్యాయ్ పరోపకారానికి ఒక అద్భుతమైన ఉదాహరణ. ఆయన తన బోధనా తరగతులకు రుసుముగా సంవత్సరానికి ఒక రూపాయి మాత్రమే వసూలు చేస్తున్నారు. చటోపాధ్యాయ్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ లో 300 మంది విద్యార్థులు ఉన్నారు. ''పేద కుటుంబాలకు చెందిన పిల్లలు కోచింగ్‌ల కోసం భారీ ఫీజులు ఎలా భరించగలుగుతారు? ఇది గ్రహించి నేను ఇలాంటి కోచింగ్ సెంటర్ ప్రారంభించాలని నిర్ణయించుకున్నాను. అయితే తాను చేస్తున్న ఈ పనికి ఇంత గొప్ప గౌరవాన్ని ఆశించలేదు'' అని చటోపాధ్యాయ్ అంటున్నారు.

పద్మ అవార్డులు ప్రతీ సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారు.

2021 సంవత్సరంకి గానూ 7 మందిని పద్మవిభూషణ్, 10 మందిని పద్మభూషణ్, 102 మందిని పద్మశ్రీ అవార్డుల కోసం ఎంపిక చేశారు. పద్మ అవార్డులకు ఎంపిక చేసిన కొద్దిమంది ప్రఖ్యాత వ్యక్తుల్లో జపాన్ మాజీ ప్రధాని షింజో అబే ఉన్నారు. ఇండో-జపనీస్ స్నేహానికి ఆయన కొత్త కోణాన్ని అందించినందుకు ఆయనకు పద్మవిభూషణ్ ఇచ్చారు. తమిళనాడుకు చెందిన ప్రముఖ గాయకుడు ఎస్ పి. బాలసుబ్రమణ్యంను మరణానంతరం పద్మవిభూషణ్‌తో



## అన్షూ జంప్‌సెన్పా (అరుణాచల్ ప్రదేశ్)

మౌంట్ ఎవరెస్ట్ పర్వతాన్ని అయిదు రోజుల్లో రెండుసార్లు అధిరోహించింది

ప్రపంచంలోనే ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించాలనేది ప్రతి పర్వతారోహకుల కల. ఇద్దరు పిల్లల తల్లి అయిన 41 సంవత్సరాల అన్షూ జంప్‌సెన్పా కేవలం అయిదు రోజుల్లో రెండుసార్లు మౌంట్ ఎవరెస్ట్ అధిరోహించిన ఏకైక మహిళ. 2017 సంవత్సరం మే 16న మొదటిసారి, మళ్ళీ మే 21న రెండవసారి ఆమె ఎవరెస్ట్ ఎక్కింది. ఆమె ఇప్పటివరకు ఎవరెస్ట్ పర్వతాన్ని మొత్తం అయిదుసార్లు అధిరోహించింది.



## లఖా ఖాన్ (రాజస్థాన్)

ఏకైక సింధీ సారంగి వాద్యకారుడు

దేశంలోనే సింధ్ సారంగి వాయిద్య కళ తెలిసిన ఏకైక కళాకారునిగా పేరు పొందారు లఖా ఖాన్. ఆయన రాజస్థాన్ లోని జోధ్‌పూర్ జిల్లాకు చెందిన మంగనియర్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఈయన శిక్షణ పొందిన గాయకుడు. హిందీ, మార్వాడి, సింధ్, పంజాబీ ఇంకా ముల్తానీ వంటి వివిధ భాషల్లో పాడగలడు. సాహిత్య అకాడమీ అవార్డుతోబాటు అనేక అంతర్జాతీయ అవార్డులు పొందాడు. లఖా ఖాన్ తన ప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా ప్రజల్ని ఉత్తేజపరుస్తున్నారు.



## ఆచార్య రామ్ యత్న శుక్ల (ఉత్తర ప్రదేశ్)

89 ఏళ్ళ వయసులో ఉచితంగా సంస్కృత విద్యను బోధిస్తున్న పండితుడు

సంస్కృత భాషను దైవ భాషగా పరిగణించే ప్రాచీన నాగరికతలలో భారతదేశం ఒకటి. వారణాసికి చెందిన 89 ఏళ్ళ ఆచార్య రామ్ యత్న శుక్ల సంస్కృత భాషను నూతన తరానికి అందిస్తున్నారు. సంస్కృతం, వేదిక్ సైన్స్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఆయన కాశీ విద్వత్ పరిషత్ అధ్యక్షుడు.



## భూరి భాయ్ (మధ్యప్రదేశ్)

ఆమె చిత్రాలు ఆమెకు ప్రపంచ గుర్తింపు తెచ్చాయి

పిథోరా పెయింటింగ్ ని తన గ్రామ సరిహద్దులు దాటి తీసుకువెళ్లిన మొదటి గిరిజన మహిళా కళాకారిణి పేరు సంపాదించుకున్నారు భూరి భాయ్. ఆమె కాన్వాస్ గుడిసెల గోడల నుండి కాగితానికి మారింది. దాంతో ఆమెకు పురస్కారాలు, ఇంకా ప్రపంచవ్యాప్త గుర్తింపు వచ్చింది. ఆమె పెయింటింగ్స్ యూరప్, ఆస్ట్రేలియా ఇంకా అమెరికా దేశాల గ్యాలరీలు, మ్యూజియంలలో ప్రదర్శించారు. ఆమె పెయింటింగ్ ఒకటి ప్రఖ్యాత సోథెబె వేలంలో అమ్ముడుపోయింది.

సత్కరించారు. అస్సాం మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గోగయ్ కి మరణానంతరం పద్మభూషణ్, లోక్‌సభ మాజీ స్పీకర్ సుమిత్ర మహాజన్‌కి కూడా పద్మభూషణ్ అవార్డులు ఇచ్చి సత్కరించారు. గుర్తింపు పొందిన అనేక మంది ప్రముఖుల పేర్లతోపాటు, గుర్తింపు ఎరుగని పేర్లు కూడా ఎన్నో ఈ జాబితాలో ఉన్నాయి. వీరి అలుపెరుగని పోరాటం వల్ల వీరికి ఆ గుర్తింపు లభించింది. ■



## పిఎం-కిసాన్ సమ్మాన్ నిధికి రెండేళ్లు, భూసార కార్డుకు ఆరు సంవత్సరాలు

# నూతన విశ్వాసంతో స్వావలంబన సాధించిన రైతులు

**దేశంలో దశాబ్దాలుగా దగాపడిన, నిర్లక్ష్యానికి గురైన రైతుల ప్రయోజనాలపై ప్రభుత్వ పథకాలు శ్రద్ధ వహిస్తున్నాయి. ఈ మేరకు ప్రపంచంలోనే అత్యంత భారీ ప్రత్యక్ష నగదు బదిలీ పథకమైన 'పిఎం-కిసాన్ సమ్మాన్ నిధి' పథకం రెండేళ్ల కిందట ప్రారంభమైంది. దీనికింద ఇప్పటిదాకా రైతుల ఖాతాల్లోకి రూ. 1,13,000 కోట్ల నగదు బదిలీ అయింది. అలాగే ఆరు సంవత్సరాల కిందట ప్రారంభించిన భూసార కార్డుల పథకం కూడా వ్యవసాయ ఉత్పాదకత సహా రైతుల ఆదాయం పెంచేందుకు తోడ్పడుతోంది.**

ఆరు సంవత్సరాల కిందట 2015 ఫిబ్రవరి 19 రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌లో 'భూసార కార్డుల' పథకం ప్రారంభించారు. ఇది వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంతోపాటు రైతుల ఆదాయాన్ని మెరుగు పరచడంలోనూ ఎంతగానో తోడ్పడుతోంది. ఇదే తరహాలో 2019 ఫిబ్రవరి 24న ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. తదనుగుణంగా దేశంలోని రైతులందరికీ వర్తించే విధంగా 'కిసాన్ సమ్మాన్ నిధి' పథకానికి ఉత్తరప్రదేశ్‌లో శ్రీకారం చుట్టింది. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల్లో వ్యయాన్ని తగ్గించడమే ఈ పథకం ధ్యేయం. ఆ మేరకు ఏడాదిలో నాలుగు నెలలకొకసారి రూ. 2,000 వంతున వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది.

ఒకవైపు సూక్ష్మ పోషకాల సముచిత వినియోగం ద్వారా భూమి ఉత్పాదకతను పెంచడంలో భూసార కార్డుల పథకం

> సమ్మాన్ నిధి కింద సొమ్ము నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుంది. ఇందులో కమీషన్లకు, కోతలకు, దుర్వినియోగానికి ఎంతమాత్రం తావుండదు. కాబట్టి సొమ్ము నేరుగా రైతుకు చేరుతుంది. ఈ పథకం లక్ష్యం ఇలా నెరవేరింది. ప్రతి రైతు కుటుంబానికీ.. ప్రత్యేకించి సకాలంలో ప్రయోజనం చేరే విధంగా ఈ పథకం విజయవంతమైంది.
>
> **ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

# సమ్మాన్ నిధితో రైతులలో హర్షాతిరేకం



'పిఎం కిసాన్ సమ్మాన్ నిధి'కి సంబంధించిన పూర్తి సమాచారాన్ని https://pmkisan.gov.in/ వెబ్‌సైట్‌లో పొందవచ్చు

రైతులు ఈ వెబ్‌సైట్ ద్వారా తమ పేరు నమోదు చేసుకోవచ్చు

ఇప్పటిదాకా 11.52 కోట్లమంది లబ్ధిదారులు నమోదు చేసుకున్నారు

# సారవంతమైన భూమి - పచ్చని పొలాలు

- అంతర్జాతీయ భూసార దినోత్సవం 2015లో నిర్వహించారు. అదే ఏడాది కేంద్ర ప్రభుత్వం భూసార కార్డుల పథకాన్ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ప్రతి కమతంలో సూక్ష్మపోషకాల స్థాయిని అంచనా వేయడమే దీని లక్ష్యం
- ఎరువుల వాడకం సందర్భంగా సూక్ష్మ పోషకాల కొరత నివారణ ప్రాతిపదికగా ప్రతి రెండేళ్లకూ ఒకసారి రైతులకు భూసార కార్డులు జారీ చేయడం ఈ పథకం ప్రధానోద్దేశం.
- ఈ మేరకు తొలి దశ (2015-17)లో 10.74 కోట్ల కార్డులు పంపిణీ చేయగా, మలి దశ (2017-19)లో 11.69 కోట్ల కార్డులు జారీ అయ్యాయి.
- ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా రూ. 700 కోట్లకు పైగా ఖర్చు చేసింది.
- దేశవ్యాప్తంగా నేడు 429 కొత్త స్థిర భూసార పరీక్ష ప్రయోగశాల (ఎస్‌టిఎల్)లు, 102 సంచార ఎస్.టి.ఎల్ లు, మరో 8,752 మినీ ఎస్.టి.ఎల్ లు అందుబాటులో ఉన్నాయి.
- రైతులు పంట భూమి నమూనాలను పరిశీలించడంతోపాటు భూసార కార్డు నివేదికనూ పొందవచ్చు.
- భూసార కార్డుల సిఫారసులు అనుసరించడంవల్ల రసాయన ఎరువుల వాడకం 8 నుంచి 10 శాతం తగ్గుముఖం పట్టడమేగాక ఉత్పాదకత 5 నుంచి 6 శాతం పెరిగిందని 'జాతీయ ఉత్పాదకత మండలి' (ఎన్‌పిసి) నిర్వహించిన అధ్యయనం తేల్చింది.
- 'ఆదర్శ గ్రామాల అభివృద్ధి' పేరిట 2019-20లో చేపట్టిన ప్రయోగాత్మక కార్యక్రమం కింద గ్రిడ్‌ల వద్ద కాకుండా రైతుల భాగస్వామ్యంతో ప్రతి కమతంలోనూ మట్టి నమూనాలను సేకరించారు.
- ఈ పథకం వ్యవసాయరంగంలో యువతకు ఉపాధిని కూడా సృష్టిస్తోంది. ఈ పథకం గ్రామీణ యువత, 40 ఏళ్లలోపు గల రైతులు భూసార ప్రయోగశాలలు ఏర్పాటు చేసి, పరీక్షలు నిర్వహించవచ్చు.

## ప్రయోజనాలు పొందడం ఎలా

సేంద్రియ ఎరువులు సహా ఆరు పంటలలో ఎరువుల వాడకంపై భూసార కార్డులు రెండు రకాల సిఫారసులను అందజేస్తాయి. అవసరమైతే రైతులు అదనపు పంటల సిఫారసులూ కోరవచ్చు. రెండు పంటకాలాలకు సంబంధించిన రైతు గణాంక సమాచారం 'ఎస్‌హెచ్‌సి' పోర్టల్‌లో 21 భాషల్లో లభిస్తుంది. సార్వత్రిక సేవా కేంద్రాలతోపాటు రైతుల కేంద్రం www.soilhealth.gov.in లో వారు తమ నమూనాలను చూసుకుని కార్డులు ముద్రించుకునే వీలుంది. తద్వారా 'ఆరోగ్యవంతమైన భూమి-పచ్చని పొలం' కలను వారు నిజం చేసుకోవచ్చు.

---

సత్ఫలితాలిస్తుండగా,

మరోవైపు 'కిసాన్ సమ్మాన్ నిధి' పథకం ప్రత్యేకించి చిన్న రైతులకు వరంగా మారుతోంది. ఈ పథకం కింద రెండేళ్లలో 10.60 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాలకు రూ. 1,13,000 కోట్లకు పైగా సొమ్ము బదిలీ అయింది.

హర్యానాలో సర్దార్ సింగ్, సుందర్ సింగ్; గుజరాత్‌లో ఘన్‌శ్యామ్ పటేల్, ధీరూ పటేల్; మధ్యప్రదేశ్‌లో మూల్‌చంద్ మెహ్వారా, తెలంగాణలో ఎం.సుధాకర్ రెడ్డి వంటి ఎందరో రైతులకు 'పిఎం-కిసాన్ సమ్మాని నిధి' పథకం అండగా నిలిచింది. ఈ పథకం తమవంటి చిన్న రైతులకే కాకుండా భూస్వాములకూ అపార లబ్ధిని ఇచ్చిందని వీరంతా అంటున్నారు. ఈ పథకం ద్వారా నాలుగు నెలలకు ఒకసారి వాయిదా సొమ్ము సకాలంలో అందుతుంది. ఈ విధంగా 'కిసాన్ సమ్మాన్ నిధి'తో అవసరాలు తీరడంవల్ల రైతులు రూ. 2,000 కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే దుస్థితి తప్పింది. ■



# జమ్ము,కశ్మీర్‌లో ప్రగతి; మెరుగైన ఆదాయంపై రైతులకు భరోసా

అభివృద్ధితోపాటు రైతులకు మెరుగైన ఆదాయంపై ప్రభుత్వ చిత్తశుద్ధిని ఇటీవల మంత్రిమండలి తీసుకున్న రెండు నిర్ణయాలు ప్రతిబింబించాయి. ఈ మేరకు కురిడీ కొబ్బరి, నూనెతీసే కొబ్బరికి కనీస మద్దతు ధర పెంపు ప్రతిపాదనకు ఆమోదంతో 12 రాష్ట్రాల్లోని 30 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగింది. అలాగే కేంద్రపాలిత ప్రాంతం జమ్ము, కశ్మీర్‌లో జలవిద్యుత్ కేంద్రానికి ఆమోదంతో సత్వర ప్రగతికి మార్గం సుగమమైంది.


**నిర్ణయం:** ఆర్థిక వ్యవహారాలపై మంత్రిమండలి కమిటీ 2021 సీజన్‌లో కొబ్బరి కనీస మద్దతు ధర పెంపు

**ప్రయోజనాలు:**

- భారతదేశం అతిపెద్ద కొబ్బరి ఉత్పత్తిదారు కాగా, 20 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 1.5 కోట్ల టన్నుల మేర ఉత్పత్తి అవుతోంది. ఈ నేపథ్యంలో తీసుకున్న నిర్ణయంవల్ల 12 తీరప్రాంత రాష్ట్రాల్లోని 30 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతారు.
- నూనె తీయడానికి ఉపయోగించే కొబ్బరిపై కనీస మద్దతు ధరను 2021 సీజన్‌లో క్వింటాలుకు రూ. 375 పెంచడంతో రూ. 10.335కు చేరగా, 2020 సీజన్‌లో క్వింటాలు ధర రూ. 9,960గా ఉంది.
- కురిడీ కొబ్బరి కనీస మద్దతు ధరను 2021 సీజన్‌లో క్వింటాలుకు రూ. 300 పెంచడంతో రూ. 10.600కు చేరగా, 2020 సీజన్‌లో క్వింటాలు ధర రూ. 10,300గా ఉంది.
- కనీస మద్దతు ధర పెంపు ప్రకటనతో జాతీయ సగటు ఉత్పత్తి వ్యయంపై నూనె తీయడానికి కొబ్బరికి 51.87 శాతం, కురిడీ కొబ్బరికి 55.76 శాతం వంతున లాభం పొందగల భరోసా లభించింది.
- కనీస మద్దతు ధరను జాతీయ సగటు ఉత్పత్తి వ్యయంకన్నా 1.5 రెట్లు అధికంగా నిర్ణయిస్తామని 2018-19 బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించింది. ఈ సూత్రానికి అనుగుణంగానే 2021 సీజన్‌లో కొబ్బరికి కనీస మద్దతు ధరను పెంచింది.
- దీనివల్ల కనిష్ఠంగా 50 శాతం లాభం పొందగల భరోసా లభిస్తుంది.
- కొబ్బరి సాగుచేసే రాష్ట్రాల్లో కనీస మద్దతు ధర అమలు నిర్వహణ బాధ్యతను కేంద్ర నోడల్ సంస్థల తరహాలో 'నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్'లు కొనసాగిస్తాయి.

**నిర్ణయం:** కేంద్రపాలిత ప్రాంతం జమ్ము, కశ్మీర్‌లోని కిష్ట్ వర్ జిల్లా పరిధిలో చీనాబ్ నదిపై రూ. 5,281.94 కోట్ల పెట్టుబడితో 850 మెగావాట్ల రత్లే జల విద్యుత్ కేంద్రం నిర్మాణానికి ఆమోదం. ఇందుకోసం 'ఎన్‌హెచ్‌పిసి-జెకెఎస్‌పిడిసి' 51 శాతం, 49 శాతం మూలధన వాటాలతో సంయుక్త వాణిజ్య కంపెనీ (జెవిసి) ఏర్పాటుకు నిర్ణయం.

**ప్రయోజనాలు:**



- రత్లే జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఏర్పాటయ్యే సంయుక్త వాణిజ్య కంపెనీలో 'జెకెఎస్‌పిడిసి' వాటా మూలధనం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి జమ్ము, కశ్మీర్ కు రూ. 776.44 కోట్ల మేర ఆర్థిక సహాయం. కంపెనీలో మరో భాగస్వామి 'ఎన్‌హెచ్‌పిసి' తన వాటా మూలధనం కింద రూ. 808.14 కోట్లు సమకూరుస్తుంది.
- రత్లే జలవిద్యుత్ కేంద్రం 60 నెలల్లో నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభం కానుంది.
- ఈ కేంద్రం నుంచి విద్యుదుత్పత్తి గ్రిడ్‌లో సమతూకానికి తోడ్పడటంతోపాటు విద్యుత్ సరఫరా పరిస్థితి మెరుగుపడుతుంది.
- ఈ విద్యుత్ కేంద్రం నిర్మాణ కార్యకలాపాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4,000 మందికి ఉపాధి లభిస్తుంది. జమ్ము, కశ్మీర్‌లో సంపూర్ణ సామాజిక-ఆర్థిక ప్రగతికీ ఇది తోడ్పడుతుంది.

# మనసుంటే మార్గం ఉంటుంది!

ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త వ్యవసాయ విధానాలతో చిలగడ దుంప సాగుచేసే రైతు రామ్‌గులాబ్ జీవితమే మారిపోయింది. ప్రధానమంత్రి 2020 డిసెంబరు నాటి తన కార్యక్రమంలో అతన్ని ప్రశంసించారు; ఓ మహిళా బృందం చొరవ కజిరంగా జాతీయ పార్కు శుభ్రతకు తోడ్పడటమేగాక ఉపాధి అకాశాలనూ సృష్టిస్తోంది

## రైతుల కోసం సరికొత్త మార్గాలు




రామ్‌గులాబ్ ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక రైతు. నిరుడు డిసెంబరు నాటి తన కార్యక్రమంలో ప్రధాన మంత్రి ప్రశంసతో అతడు వెలుగులోకి వచ్చాడు. రామ్‌గులాబ్ మరో 300 మంది రైతులతో ఒక రైతు ఉత్పాదక సంస్థ (ఎఫ్‌పిఒ)ను ఏర్పాటు చేశాడు. వారిప్పుడు తాము పండించిన ఉత్పత్తులను మునుపటితో పోలిస్తే ఒకటిన్నర రెట్లు అధిక ధరకు విక్రయించ గలుగుతున్నారు. దేశంలో 10,000 'ఎఫ్‌పిఒ'ల ఏర్పాటుతోపాటు వాటికి ఆర్థిక సహాయం అందించేలా ప్రభుత్వం చేపట్టిన ఉద్యమం నేడు దేశమంతటా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో రామ్‌గులాబ్ ఆధ్వర్యంలోని 'ఎఫ్‌పిఒ' ప్రస్తుతం తాము పండించే 'వి-43 స్వర్ణ చిలగడ దుంప' పంటను గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో గల వ్యవసాయ కంపెనీకి విక్రయిస్తోంది. దీనిపై ప్రధాన మంత్రి నుంచి రామ్‌గులాబ్ అభినందనలు అందుకున్న తర్వాత గుజరాత్‌కు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాలో సమయం, ఖర్చు ఆదా అయ్యే విధంగా తమకు తోడ్పడాలని భారత రైల్వేశాఖ అతన్ని సంప్రదించింది. కంపెనీ ఇప్పుడు 400 టన్నుల చిలగడ దుంపలను కిలో రూ. 25 వంతున కొనుగోలు చేయనుండగా, ఇదే పంటకు స్థానికంగా కిలో రూ. 15-20 మాత్రం ధర లభిస్తుంది. కొనుగోలు ఒప్పందంలో భాగంగా కంపెనీకి తొలి విడతగా 10 టన్నుల చిలగడ దుంప పంటను ఫిబ్రవరిలో పంపనుండగా మరో 200 టన్నులు 2021 జూన్ నాటికి సరఫరా చేస్తారు. ఇప్పుడిక రామ్‌గులాబ్ పండించే చిలగడ దుంప తక్కువ రవాణా వ్యయంతో కేవలం 35 గంటల్లో గుజరాత్‌లోని మార్కెట్లకు చేరిపోతుంది.

## వస్త్రాలుగా మారుతున్న వ్యర్థాలు



రూప్‌జ్యోతి సైకియా గగోయ్- కజిరంగా జాతీయ పార్కులో, ఆ పరిసరాల్లో పోగుపడే ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యకు ఆవిష్కరణాత్మక పరిష్కారం కనుగొంది. ఈ పార్కు ప్రపంచ వారసత్వ ప్రదేశం మాత్రమేగాక, అంతరించిపోతున్న ఒంటికొమ్ము ఖడ్గమృగాల నిలయంగానూ ప్రసిద్ధం. ఇక్కడ పోగుపడే ప్లాస్టిక్ వ్యర్థాలను గగోయ్ సేకరించి, తన వినూత్న వ్యాపార సంస్థ 'విలేజ్ వీవ్స్' ద్వారా సంప్రదాయ చేనేత వస్త్రంగా రూపొందిస్తుంటారు. ఆ ప్రాంతంలోని కొందరు మహిళలతో కలసి అక్కడ కనిపించే చెత్తనంతా ఆమె సేకరిస్తారు. ఆ మేరకు తగినంత వ్యర్థాలు పోగయ్యాక దాన్నంతా శుభ్రంగా కడిగి, ఎండబెడతారు. ఆ తర్వాత వాటిని పొడవైన సన్నని దారాల్లా కత్తిరించి, ఒకదానికొకటి ముడివేస్తూ మరింత పొడవుగా చేస్తారు. ఈ దారాలను, పత్తి దారంతో కలిపి సంప్రదాయ మగ్గంపై నేస్తారు. అటుపైన ఈ వస్త్రంతో సంప్రదాయ దుస్తులు, దుపట్టాలు, టేబుల్‌పై పరిచే వస్త్రాలు వగైరా తయారుచేస్తారు. ఇప్పటిదాకా ఆమె అస్సాంలోని 35 గ్రామాల్లో 2,000 మందికి పైగా మహిళలకు ఇందులో శిక్షణ ఇచ్చి వారికి స్వావలంబన కల్పించారు. ఈ బృందం 2012లో 'కజిరంగా హాట్' పేరిట ఒక విక్రయ కేంద్రాన్ని కూడా ప్రారంభించింది. ఈ కేంద్రంలోనే వారు తమ ఉత్పత్తులను విదేశీయులకు, ఇతర ఖాతాదారులకు విక్రయిస్తున్నారు. ఆమె చొరవ ఫలితంగా పర్యావరణ పరిరక్షణతోపాటు మహిళలను ఆర్థికంగా స్వతంత్రులను చేసింది. ■



# బలమైన.. సామర్థ్యం గల దేశంగా ఆవిర్భవించిన భారత్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో స్థానిక ధీరోదాత్తుల వినూత్న చొరవను కొనియాడారు; ప్రస్తుత కరోనా సంక్షోభం నడుమ ప్రపంచానికి సేవలందించడంలో భారత స్వావలంబన, సామర్థ్యాలు ఏ విధంగా తోడ్పడ్డాయో ఈ సందర్భంగా విశదీకరించారు.

**పద్మ పురస్కారాలు:** అజ్ఞాత ధీరోదాత్తులను 'పద్మ పురస్కారం'తో సత్కరించే సంప్రదాయం ఈసారి కూడా కొనసాగుతుంది. ఇలాంటి వ్యక్తులతోపాటు వారి సేవాతత్పరత గురించి మరింత తెలుసుకోవాల్సిందిగా నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

**అత్యంత వేగంతో టీకా:** ప్రపంచంలోనే అత్యంత భారీ కొవిడ్-19 టీకా కార్యక్రమం చేపట్టిన భారత్ కేవలం 15 రోజుల్లోనే 30 లక్షల మంది కరోనా యోధులకు టీకాలు పూర్తిచేసింది. ఈ మైలురాయిని చేరడంలో అమెరికా 18 రోజులు, బ్రిటన్ 36 రోజుల సమయం తీసుకోవడం గమనార్హం!

**పర్యాటక గమ్యాలు:** దేశంలోని 15 జాతీయ పర్యాటక ప్రదేశాల సందర్శనకు నేను పిలుపునిచ్చాను. ఈ స్ఫూర్తితో భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పూర్వీకుల నివాసాన్ని ప్రియాంక పాండే జనవరి 1న సందర్శించారు. తద్వారా దేశంలోని మహనీయుల జీవితాలతో పరిచయానికి తొలి అడుగు వేశారు.

**భారత్‌ను ఆవిష్కరించండి:** భారత్ తన 75వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో 'ఇండియా సెవెంటీ ఫైవ్' దిశగా యువ రచయితల కోసం వినూత్న కార్యక్రమం చేపట్టబడింది. భారతీయ వారసత్వం-సంస్కృతిని లోతుగా అధ్యయనం చేసిన యువతరం 'స్వాతంత్ర్య పోరాటం, సమర యోధుల' అంశంపై రచన చేసేలా వారిని ప్రోత్సహించడం దీని ఉద్దేశం.

**ఆవిష్కరణల శక్తి:** బోయిన్‌పల్లిలోని కూరగాయల మార్కెట్ అక్కడి కూరగాయ వ్యర్థాలతో విద్యుదుత్పాదన చేస్తోంది. ఇలా రోజూ 10 టన్నుల వ్యర్థాలతో సుమారు 500 యూనిట్ల విద్యుత్తు మాత్రమే గాక 30 కిలోల జీవ ఇంధనాన్ని కూడా ఉత్పత్తి చేస్తోంది.

**మహిళా సాధికారత:** నలుగురు భారత మహిళా పైలట్లు శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి బెంగళూరు దాకా ఎక్కడా ఆగకుండా విమానం నడిపించారు. జనవరి 26నాటి కవాతులో భారత వాయుసేనకు చెందిన ఇద్దరు మహిళా పైలట్లు చరిత్ర సృష్టించారు. దేశంలో మహిళా భాగస్వామ్యం నిరంతరం పురోగమిస్తోంది.

**వ్యవసాయం:** ఝాన్సీలో నెలపాటు నిర్వహించే 'స్ట్రాబెర్రీ వేడుక' ఇటీవలే ప్రారంభమైంది. ఇప్పుడిక బుందేల్‌ఖండ్‌లో స్ట్రాబెర్రీ సాగుపై ఉత్సాహం పెరుగుతోంది. ఇది ఝాన్సీ నగరం ముద్దుబిడ్డ గుర్లీన్ చావ్లా పోషించిన కీలక పాత్ర ఫలితమే! 'స్వదేశంలోనే ఉందాం' అనే భావనను ఝాన్సీ స్ట్రాబెర్రీ వేడుక నొక్కి చెబుతోంది.

**ఎల్లలు దాటిన యోగా:** చిలీలో నవంబరు 4వ తేదీని 'జాతీయ యోగా దినం'గా ప్రకటించారు. చిలీ చట్టసభకు సంబంధించి మీకు ఆసక్తి కలిగించే మరొక విషయం కూడా ఉంది. చిలీ సెనేట్ ఉపాధ్యక్షుడి పేరు రవీంద్రనాథ్ క్వింటెరోస్. గురుదేవుడు రవీంద్రనాథ్ టాగూర్ స్ఫూర్తితో ఆయనకు ఆ పేరు పెట్టారు!

**రహదారి భద్రత:** మన దేశంలో జనవరి 18 నుంచి ఫిబ్రవరి 17దాకా రహదారి భద్రత మాసోత్సవం నిర్వహిస్తున్నాం. రోడ్డు ప్రమాదాలు మన దేశానికేగాక ప్రపంచం మొత్తానికీ ఆందోళనకర అంశం. నేడు భారత్‌లో రహదారి భద్రతపై ప్రభుత్వం సహా వ్యక్తిగత, సామూహిక స్థాయిలలో విశేష కృషి సాగుతోంది.

**సృజనాత్మకతకు గుర్తింపు:** సరిహద్దు రహదారుల సంస్థ (బిఆర్‌ఓ) నిర్మించిన రహదారుల గుండా వెళ్తున్నపుడు అనేక ఆవిష్కరణాత్మక నినాదాలు కనిపిస్తుంటాయి. ఇప్పుడు మీరు కూడా అటువంటి సృజనాత్మక నినాదాలు, ఆకట్టుకునే పదబంధాలను పంపవచ్చు. ఉత్తమ నినాదాలు ఈ ఉద్యమంలో వినియోగించబడతాయి.

ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా మన్ కీ బాత్ వినండి



**నరేంద్ర మోదీ:** ఈ స్వయం సమృద్ధ భారత బడ్జెట్ ప్రధానంగా రైతులు, వ్యవసాయ రంగం కోసమే. ఆరుగాలం కష్టించే మన అన్నదాతల ఆదాయం రెట్టింపు చేయడానికి ఇది తోడ్పడుతుంది. దీంతోపాటు భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాలతో వ్యవసాయ రంగానికి మరింత ఉత్తేజమిస్తుంది. రుణ లభ్యత కూడా మెరుగుపడి, ఎపిఎంసి వ్యవస్థ బలోపేతమవుతుంది.



**రాజ్‌నాథ్ సింగ్:** రక్షణ రంగానికి కేటాయింపులను 21-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 4.78 లక్షల కోట్లకు పెంచినందుకు ప్రధాన మంత్రితోపాటు ఆర్థిక శాఖ మంత్రికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. ఇందులో రూ. 1.35 లక్షల కోట్లు మూలధన వ్యయం కాగా, తద్వారా రక్షణ మూలధన వ్యయాన్ని 19 శాతం పెంచినట్లయింది. గత 15 సంవత్సరాల్లో రక్షణ రంగానికి అత్యధిక మూలధన కేటాయింపు ఇదే తొలిసారి.



**అమిత్ షా:** విద్యా నాణ్యత కోసం మోదీ ప్రభుత్వం రూ. 3,000 కోట్లతో జాతీయ అప్రెంటిస్ షిప్ శిక్షణ యోజనను ప్రారంభించింది. అలాగే రూ. 50,000 కోట్లతో జాతీయ పరిశోధన సంస్థ కూడా ఏర్పాటవుతుంది. వీటితోపాటు జాతీయ భాషానువాద కార్యక్రమం ప్రారంభం కానుంది. తద్వారా ప్రాంతీయ భాషా వికాస కృషి బలోపేతమవుతుంది.



**నితిన్ గడ్కరీ:** గౌరవనీయ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన స్వయం సమృద్ధ భారత బడ్జెట్ నవ భారతానికి పునాది వేస్తుంది. అంతేగాక 130 కోట్ల మంది భారతీయుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది.



**పీయూష్ గోయల్:** ఈ స్వయం సమృద్ధ భారత బడ్జెట్‌లో పన్ను విరామాలు, ప్రోత్సాహకాలు ప్రకటించడం హర్షణీయం. దేశం ఆర్థిక వృద్ధికి కీలక మూలస్తంభాల బలోపేతానికి నిర్దేశించిన మార్గ ప్రణాళికను భారత పారిశ్రామిక రంగం కొనియాడుతోంది.



**డాక్టర్ హర్షవర్ధన్:** ఈ స్వయం సమృద్ధ భారత బడ్జెట్ సరికొత్త సౌభాగ్య భారత నిర్మాణం కోసం మానవ మూలధనానికి పునరుత్తేజమిస్తుంది.

- ఎన్ఇపి కింద పాఠశాలలు గుణాత్మకంగా బలోపేతం అవుతాయి
- గిరిజన ప్రాంతాల్లో విద్యా మౌలిక సదుపాయాలు మెరుగవుతాయి
- షెడ్యూల్డు కులాల విద్యార్థులకు సాధికారత కలుగుతుంది
- ప్రభుత్వ నిధులతో పనిచేసే పరిశోధన సంస్థల మధ్య సమన్వయం పెరుగుతుంది



# India puts its military might and cultural heritage on show

# [ DAVOS ADDRESS ] Many more made-in-India Covid vaccines soon: Modi

HT Correspondent

Right now, there are two made-in-India vaccines — but in the coming days, many more vaccines will come. This will help us support other countries at scale

NARENDRA MODI, Prime Minister

# PM: 1 lakh NCC cadets to be trained for role in coastal, border areas

EXPRESS NEWS SERVICE
NEW DELHI, JANUARY 28

'A third of them will be girl cadets'

# CABINET CLEARS HIKE IN MSP FOR COPRA

HT Correspondent

# K-CURVE CONCERNS Big jump in spending must for a sustained recovery

It is not just MSMEs, even the core sector is doing badly and sluggish 2-wheeler sales make it clear the uptick is patchy

The Good

The Bad

# BSF unfurls 131-foot-high Tricolour, tallest along India-Pak border in J&K

ARUN SHARMA

# There should be discussions this session for meaningful results: PM

Prasad slams Oppn boycott, says President above political differences

LIZ MATHEW

RNI No. :
DELTEL/2020/78829
February: 16-28, 2021

న్యూ ఇండియా
# సమాచార్
పక్షపత్రిక

RNI Registered No. DELTEL/2020/78829, Delhi Postal License No DL (S)-1/3546/2020-22, WPP NO U (S)-94/2020-22, posting at BPC, Meghdoot Bhawan, New Delhi-110001 On 13-17 advance Fortnightly, (Publishing Date February 4, 2021, Pages-48)

## ప్రప్రథమంగా దేశం, ఆ తర్వాత గురువు,
## ఆ తర్వాత తల్లిదండ్రులు, ఆ తర్వాతే పరమేశ్వరుడు
## అంటే - ముందుగా నీ గురించి కాకుండా
## దేశం గురించి ఆలోచించడం ప్రధానం

-ఛత్రపతి శివాజీ మహరాజ్

(ఫిబ్రవరి 19న ఛత్రపతి శివాజీ 391వ
జయంతి సందర్భంగా దేశం ఆ
మహనీయుడిని స్మరించుకుంటోంది)

"శివాజీ మహరాజ్ యుద్ధ క్షేత్రంలో
వీరవిహారం చేయడమేగాక
పరిపాలనలో తనదైన ముద్ర వేశారు.
తన సుపరిపాలన ద్వారా
అసంఖ్యాక ప్రజల మన్నన పొందారు"
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



Telugu Issue 16

**Editor:**
**Kuldeep Singh Dhatwalia,**
Principal Director General,
PIB, New Delhi

**Published & Printed by: Satyendra Prakash,** Director General, BOC on behalf of Bureau of Outreach and Communication

**Published from Bureau of Outreach and Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi - 110003**

**Printed at** Infinity Advertising services Pvt. Ltd. FBD-One Corporate Park, 10th Floor, New Delhi-Faridabad border, NH-1, Faridabad-121003 (Haryana)